జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 14-2-2026
పేజీ :12

# కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచల భద్రత

- మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు
- టిటిడిసి ప్రాంగణం లో 163 బి ఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమ లు
- విజయోత్సవ ర్యాలీలకు అను మతులు లేవు
- విజయం తర్వాత టపాకాయ లు పేల్చరాదు
- ఏజెంట్లకు, వార్డ్ కౌన్సిలర్ అ భ్యర్థులకు సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇంకు పెన్నులకు అనుమతి లేదు
- సంబంధిత అధికారుల అను మతులు తీసుకున్న తర్వాత నిర్దేశించిన రోజు మాత్రమే వి జయోత్సవ ర్యాలీలు నిర్వహిం చాలి

14

మొదటిసారిగా ఏర్పడిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది. శుక్రవారం వెలువడిన తుది ఫలితాల్లో 60 డివిజన్లలో కాంగ్రెస్ అభ్యర్థులు 44 స్థానాల్లో విజయం సాధించి కార్పొరేషన్‌పై సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించారు. ఇదే తొలిసారి మేయర్ పీఠాన్ని కూడా కాంగ్రెస్ కైవసం చేసుకోవడం విశేషం.

# మంచిర్యాల కార్పొరేషన్‌పై ఎగిరిన కాంగ్రెస్ జెండా

03

## మొదటి మేయర్ పీఠం 'హస్తం' గతం

## 60 డివిజన్లలో కాంగ్రెస్ అభ్యర్థులు 44 స్థానాల్లో విజయం

## మహిళా అభ్యర్థుల ఘన విజయం

## టీఆర్ఎస్, బీజేపీలు సింగిల్ డిజిట్‌కే పరిమితం

మంచిర్యాల, 13, ఫిబ్రవరి ప్రజా జ్యోతి :

అదిలాబాదులో మరోసారి

# వికసించిన కమలం

- మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చా టిన బిజెపి
- కాంగ్రెస్ కొంపముంచిన అంత ర్గత కుమ్ములాటలు
- పరువు కాపాడుకున్న బిఆర్ ఎస్
- సత్తా చాటిన స్వతంత్ర అభ్యర్థులు
- పుంజుకున్న ఎంఐఎం

అదిలాబాద్ లో భారతీయ జ నతా పార్టీ మరోసారి తమ స త్తా చాటుకుంది. అదిలాబాద్‌లో మరోసారి కమలం వికసిం చింది గతంలో బీజేపీ ఎమ్మెల్యే స్థానంను కైవసం చేసుకున్న అ నంతరం ఎంపీ స్థానం ను కూ డా దక్కించుకుంది. అంతేకాదు మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఆ దిలాబాద్ లో తమ సత్తా ఏం టో నిరూపించుకుంది. అత్యధి క స్థానాలు కైవసం చేసుకుని ఆదిలాబాద్ బల్దియా పీఠంపై జెండా ఎగురవేసేందుకు సిద్ధ మైంది. కాంగ్రెస్ పార్టీ అంతర్గత కుమ్ములాటలు మరోసారి కొం పముంచాయి. ఆ పార్టీలో గ తంలో వర్గ విభేదాలతో సతమ తమవుతూ నాయకులు ఎవరి తోవన వారు తమ కార్యక లా పాలను నిర్వహించారు. గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో చేదు అనుభవాలను చూసిన ఆ పార్టీ పార్టీ నుంచి సస్పెండ్ అయిన సీనియర్లందరినీ మ ళ్ళీ ఆక్కున చేర్చుకొని గత పం చాయతీ ఎన్నికల్లో ను మళ్లీ ఈ మున్సిపల్ ఎన్నికల్లోను రం గంలోకి దిగారు. ఎంతో ఉత్సాహంతో ఏకతాటిపై ఉన్నట్లు నటించిన సీనియర్ నాయకులు మళ్లీ ఈ బల్ది ఎన్నికల్లోను తమ అసంతృప్తిని మరోసారి బహిర్గతం చేశారు. సీ ఎన్నడూ లేని విధంగా ఈ బల్ది ఆ ఎన్నికల తలపడేందుకు కాంగ్రెస్ పార్టీ నుంచి అనేకమంది టిక్కెట్లు ఆశించి తమ నామినేషన్లను దాఖలు చేశారు. అయితే అనేకమంది ఆశించి టికెట్ లభించగా భంగపడ్డారు అయితే కొందరు గెలిచే సత్తా ఉన్నప్పటికీ వారికి టికెట్టు దక్కినట్టే దక్కి చివరి క్షణంలో రద్దు కావడంతో వారు స్వతంత్ర అభ్యర్థులుగా రెబల్స్గా రంగంలోకి దిగి తమ సత్తా ఏమిటో చూపించారు. స్వతంత్ర అభ్యర్థుల్లో దాదాపు నలుగురు కూడా కాంగ్రెస్ రెబల్స్ గానే పోటీ చేసినట్లు తెలుస్తోంది.




# ప్రైవేట్ కాంటాల పెత్తనం

## రైతు శ్రమకు తగిన ధర దొరుకుతుందా?

- ఆసిఫాబాద్ ప్రధాన రహదారికి ఇరువైపులా పత్తి కాంటాలు
- అధికారుల పర్యవేక్షణ శూన్యం మద్దతు ధర తగ్గించి కొనుగోళ్లు
- పత్తి రైతులు తీవ్ర ఆందోళన కూలీ ఖర్చులు పోగా చేతిలో మిగిలేది శూన్యం రైతుల ఆవేదన
- తేమ పేరుతో ధర కోతలు – పత్తి రైతులపై భారమైన దెబ్బ
- అధికారుల నిర్లక్ష్యంతో దళారుల ఆధిపత్యం పెరుగుతోందా?
- పత్తి రైతుల కష్టాలు రెట్టింపు – తక్షణ చర్యల కోసం డిమాండ్

04

# ప్రశాంతంగా ముగిసిన ఓట్ల లెక్కింపు



**ఆదిలాబాద్ బ్యూరో,ఫిబ్రవరి 13, (ప్రజా జ్యోతి):** జిల్లాలో మున్సిపల్ కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణం లో విజయవంతంగా ముగిసిన ట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తె లిపారు. కౌంటింగ్ విధుల్లో పా ల్గొన్న సిబ్బంది క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసి మొ త్తం ప్రక్రియను సాఫీగా పూర్తి చేశారని ఆయన అభినందిం చారు. వివిధ శాఖల అధికారు లు సమన్వయంతో వ్యవహ రించడం వలన కౌంటింగ్ విజ యవంతమైందని వెల్లడించా రు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ లను విజయవంతంగా పూర్తి చేసినందుకు అన్ని శాఖల అ ధికారులకు అభినందనలు తె లిపారు. మద్దతు అందించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తె లియజేస్తూ, కౌంటింగ్‌లో పాల్గొ న్న సిబ్బంది, భద్రతా సిబ్బంది, సంబంధిత అధికారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థుల భవిష్యత్ లక్ష్యంగా వికాసం స్ఫూర్తి సదస్సు



**బాసర ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** బాసర మండల కేంద్రంలోని నాగభూషణం విద్యాలయం, బాసర ఆధ్వర్యంలో బాసర మండల్ స్థాయి ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు "వికాసం" పై శుక్రవారంపదో తరగతి విద్యార్థుల భవిష్యత్ లక్ష్యంగా, "వికాసం" (వ్యక్తిత్వ వికాసం) అంశంపై ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక స్ఫూర్తిదాయక కార్యక్రమం నాగభూషణం విద్యాలయం, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంపాక్ట్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షురాలు కె. మాధవి పాల్గొని విద్యార్థులకు విలువైన సందేశాలు అందించారు. గౌరవ అతిథిగా కె. రామచంద్రుడు (ఆర్గనైజింగ్ సెక్రటరీ) పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మకంగా మాట్లాడారు. అలాగే కె. స్రుజన విద్యార్థులకు అవసరమైన స్టడీ టెక్నిక్స్, సిట్టింగ్ టెక్నిక్స్, టైమ్ మేనేజ్‌మెంట్, లక్ష్య నిర్ధారణ, పరీక్షలకు సన్నద్ధమయ్యే విధానం వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బాసర మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. సెషన్‌ను పూర్తిగా ఇంటరాక్టివ్‌గా నిర్వహించి, విద్యార్థుల నుండి ప్రశ్నలు తీసుకొని, వారికి సరైన దిశానిర్దేశం చేశారు. విద్యార్థులలో ఉన్న భయాలు, సందేహాలు తొలగించి, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే విద్యార్థులు చదువులో ఏకాగ్రత పెంచుకోవడం, సమయాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవడం వంటి అంశాలపై కూడా సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మైసాజీ ఇంపాక్ట్ నిర్మల్ స్ఫూర్తి అధ్యక్షులు వాడేకర్ లక్ష్మణ్ గౌతమ్ (స్పీకర్), పోకిరి సంజీవ్ పాఠశాల ప్రిన్సిపల్ బాబు రావు విద్యార్థులు పాల్గొనారు

# విజయోత్సవ ర్యాలీలు నిర్వ హిస్తే కేసులు తప్పవు





**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 13, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్నిక ల విజయాలలో గెలుపొందిన అభ్యర్థులు ఎలాంటి ర్యాలీల ను నిర్వ హించరాదని, విజ యోత్సవ ర్యాలీలకు అనుమ తులు లేవని, సంబంధిత అధి కారుల అనుమతి మేరకే నిర్దే శించిన రోజు మాత్రమే విజ యోత్సవ ర్యాలీలు నిర్వహిం చాలని సూచించారు. వార్డుల లో గెలిచిన అభ్యర్థులు టపా కాయలు పేల్చ రాదని, పోలీ సులను నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసుల న మోదు చేయబడతాయని హె చ్చరించారు. ముఖ్యంగా కౌం టింగ్ కేంద్రం పరిసర ప్రాంతాల లో 144 సెక్షన్ అమల్లో ఉన్నం దున ప్రజలు గుమిగూడి ఉండ కుండా ఉండాలని, ఐ లవ్ ఆది లాబాద్, కొండా లక్ష్మణ్ బాపూ జీ చౌరస్తా, పాలిటెక్నిక్ కాలేజ్, మావల పోలీస్ స్టేషన్ వద్ద ఎ లాంటి గుమ్మికూడి ఉండకుం డా ప్రజలు ఉండాలని సూచిం చారు.






# ఎన్నికల్లో గెలుపొందిన అభ్య ర్థులకు ధృవపత్రాలు అందజేసి న కలెక్టర్

మున్సిపల్ ఎన్నికల సందర్భం గా శుక్రవారం స్థానిక టిటిడిసి లో మున్సిపాలిటీ పరిధిలో వి విధ వార్డులలో గెలుపొందిన అభ్యర్థులకు ఎన్నికల సాధార ణ పరిశీలకులు హనుమంత్ నాయక్, ఎస్పీ అఖిల్ మహాజ న్ తో కలిసి ధ్రువీకరణ పత్రాల ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా అందజేశారు. ఓట్ల లెక్కింపు పూర్తి కాగానే గెలుపొందిన అ భ్యర్థులను ఏకతాటిపైకి పిలి చి ధృవ పత్రాలను అంద జేశా రు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజే శ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చా బ్ర, నోడల్, ఎన్నికల అధికారు లు, సిబ్బంది, తదితరులు.

# మున్సిపల్ పరోక్ష ఎన్నికలకు కట్టుదిట్టమైన నిబంధనలు

**సెక్షన్ 163 అమలు జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 13, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ల పరోక్ష ఎన్నికలను పారదర్శకం గా, ప్రశాంతంగా నిర్వ హించే దుకు జిల్లా యంత్రాంగం కట్టు దిట్టమైన చర్యలు చేపట్టింది. ఈ నెల 16న జరగనున్న పరో క్ష ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక నిబంధనలు అమలు చేస్తున్న ట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నిక ల అధికారి రాజర్షి షా తెలిపా రు.ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు భారతీయ నాగరిక్ సు రక్ష సంహిత (బిఎన్ ఎస్ ఎస్) సెక్షన్ 163 కఠినంగా అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. ముందస్తు అనుమతి లేకుండా బహిరంగ లేదా ప్రైవేట్ ప్రదేశా ల్లో ముగ్గురికి మించి గుమి కూ డరాదని స్పష్టం చేశారు. ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావ ళి (ఎంసిసి) ఉల్లంఘన గా ప రిగణించబడుతుందని హెచ్చ రించారు.రాజకీయ శిబిరాలు, అనధికార సమావేశాల నిర్వ హణపై ప్రత్యేక నిఘా ఉంచిన ట్లు తెలిపారు. ప్రైవేట్, టూర్ వాహనాల వినియోగంపై తని ఖీలు కొనసాగుతాయని, నిబం ధనలకు విరుద్ధంగా వ్యవహరి స్తే చట్టపరమైన చర్యలు తప్ప వని పేర్కొన్నారు. ఇందుకోసం ఎన్‌ఫోర్స్‌మెంట్, సర్వైలెన్స్ బృందాలను అప్రమత్తం చేసి నట్లు వివరించారు. ఎన్నికైన అభ్యర్థులు ఎన్నికల నియమా వళిని పాటించాలని తెలిపా రు. ఈ ఆదేశాలు తక్షణమే అ మల్లోకి వచ్చాయని, ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు కొనసా గుతాయని చెప్పారు. ఎన్నిక లు ప్రశాంతంగా సాగేందుకు ప్ర జలు, ప్రజాప్రతినిధులు సహక రించాలని జిల్లా కలెక్టర్ కోరా రు.



# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌పై ఎగిరిన కాంగ్రెస్ జెండా

**మంచిర్యాల, 13, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** ఈ విజయంలో కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పట్టుదలతో చేసిన శ్రమ కీలకంగా నిలిచింది. నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ఎన్నికల సమయంలో సమన్వయంతో నడిపిన ప్రచారం గెలుపుకు దోహదపడ్డాయని రాజకీయ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. అలాగే జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ సుడిగాలి పర్యటనలు చేసి, కుటుంబ సభ్యులతో కలిసి ఓటర్లను కలుసుకొని అభ్యర్థించడం కూడా పార్టీకి బలంగా మారింది. సర్వే సంస్థల అంచనాలకు అనుగుణంగానే ఫలితాలు వెలువడ్డాయి. కాంగ్రెస్ తర్వాత తెలంగాణ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నుంచి 8 మంది, భారతీయ జనతా పార్టీ నుంచి 5 మంది అభ్యర్థులు గెలుపొందారు. జనసేన పార్టీ నుంచి ఒకరు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి ఇద్దరు, స్వతంత్ర/రెబల్ అభ్యర్థులు విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో మహిళా అభ్యర్థులు భారీ సంఖ్యలో గెలుపొందడం రాజకీయంగా కీలక మలుపుగా భావిస్తున్నారు. అదేవిధంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి తొలిసారి పోటీ చేసి ముగ్గురు గెలుపొందడం సంచలనంగా మారింది. స్థానికత, పరిచయాలు, వ్యక్తిగత ప్రభావం వంటి అంశాలు కొన్ని చోట్ల కీలకంగా పనిచేశాయని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే ప్రధాన పార్టీలకు ఎక్కువగా పార్టీ గుర్తే పనిచేసిందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. మధ్యాహ్నం తర్వాత తుది ఫలితాలు వెల్లడికావడంతో కౌంటింగ్ కేంద్రానికి 100 మీటర్ల అవతల పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు ప్రారంభించారు. ఆయా వార్డుల్లో బైక్ ర్యాలీలు, పార్టీ జెండాలతో జైజై నినాదాలు, పటాసుల మోతతో విజయోత్సవాలు అంబరాన్ని తాకాయి. స్వీట్లు పంచుకొని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ నెల 16న జరిగే మేయర్, ఉపమేయర్ ఎన్నికల విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. అయితే బీ-ఫారం ఇచ్చిన దశలోనే మేయర్ పీఠం ఎవరికి అన్న విషయాన్ని పార్టీ అంతర్గతంగా స్పష్టం చేసినట్లు సమాచారం. పేరు మాత్రం రహస్యంగానే ఉంచారు.



మొత్తానికి ఎన్నికల నిర్వహణ నోటిఫికేషన్ నుంచి ఫలితాల వరకు ప్రశాంతంగా సాగింది. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పర్యవేక్షణలో, మంచిర్యాల ఏసీపీతో పాటు ఉన్నతాధికారులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తలేదు. ఎన్నికలు, ఫలితాలు సజావుగా ముగియడంతో ప్రజలు, అన్ని పార్టీల నాయకులు ఊపిరి పీల్చుకున్నారు.

**మంచిర్యాల 57వ డివిజన్‌లో ఉత్కంఠ.. రీకౌంటింగ్‌కు బీజేపీ డిమాండ్......**

కాగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 57వ డివిజన్‌లో ఓట్ల లెక్కింపులో ఉత్కంఠ కొనసాగింది. ఈ డివిజన్ లో కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా ప్రతించిన బిజెపి అభార్థి పోటీ లో ఉన్నారు .ఓట్ల లెక్కింపులో అవకతవకలు జరిగాయంటూ బీజేపీ అభ్యర్థి రీకౌంటింగ్ కోరారు. మొదటి కౌంట్‌లో అభ్యర్థి బుద్ధి రామచందర్‌కు 5 ఓట్ల ఆధిక్యం లభించినట్లు అధికారులు ప్రకటించారు. అయితే లెక్కింపులో స్పష్టత లేదని ఆరోపిస్తూ బీజేపీ అభ్యర్థి గాజుల మహేష్ గౌడ్ రీకౌంటింగ్‌కు డిమాండ్ చేశారు. దీంతో అధికారులు మరోసారి అన్ని రౌండ్ల ఓట్లను తిరిగి లెక్కించనున్నారు. ఈ పరిణామాలు రెండు వర్గాల్లో టెన్షన్‌కు దారి తీశాయి.

# గర్భిణి మహిళలకు మెరుగైన వైద్య సౌకర్యాలు, ఇంటి నుంచి దవాఖానాలకు సురక్షిత ప్రయాణం

**సిర్పూర్(టి)ప్రాథమిక ఆరోగ్య కేంద్రపరిధిలో102 అంబులెన్స్ సేవలు విస్తృతంగా అందు బాటు లో ఉన్నాయి**

**సద్వినియోగం చేసుకోవాలి 102 అంబులెన్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నరేష్ యాదవ్**

**ఫిబ్రవరి,13, సిర్పూర్(టి) నియోజకవర్గం ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 102 అంబులెన్స్ సేవలను సద్విని యోగం చేసుకోవాలని 102 అంబులెన్స్ డిస్టిక్ మేనేజర్ నరేష్ యాదవ్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ..గర్భిణీ మహిళలకు ఇంటి నుంచే హాస్పిటల్ వరకు సురక్షితంగా ప్రయాణించడం జరుగుతుందని అన్నారు. 102 అంబులెన్స్ సేవలు ప్రజలకు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయని అన్నారు.ఈ సేవల ద్వారా గర్భిణీ మహిళలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడం జరుగుతుందని తెలిపారు. సిర్పూర్ (టి) మండల సిహెచ్సి కేంద్రంలో ఉన్న 102 అంబులెన్స్ ద్వారా, సంబంధిత పిఎస్ పరిధి లోని సబ్ సెంటర్ల గ్రామాల్లో ఆశా వర్కర్లు,ఏఎన్ఎంల సహకారంతో గర్భధారణ నెల నుండి ప్రసవం అయ్యే వరకు గర్భిణీ మహిళ లను వారి ఇంటి దగ్గర నుంచే హాస్పిటల్‌కు తీసుకెళ్లి, చెకప్ పూర్తయ్యాక మళ్లీ సురక్షితంగా ఇంటి వద్దకు చేర్చడం జరుగు తుందని అన్నారు.అదేవిధంగా స్కానింగ్ అవసరం ఉన్న వారికి, బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ అవసరమైన గర్భిణీ మహిళలను అవసరాన్ని బట్టి కాగజ్నగర్, మంచిర్యాల జిల్లా ప్రభుత్వ దవఖానాలకు 102 అంబులెన్స్ ద్వారా తీసుకపోవడం జరుగుతుందని అన్నారు.ఇక ప్రభుత్వ ఆసుపత్రు ల్లో ప్రసవం పూర్తయ్యాక మదర్ అండ్ బేబీ ఇద్దరినీ సురక్షితంగా వారి నివాస ప్రాంతానికి చేర్చే బాధ్యతను కూడా 102 అంబులెన్స్ నిర్వహిస్తుందని అన్నారు.ఈ విధంగా సిర్పూర్ (టి) మండల ప్రజలకు 102 సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు.ఈ సేవల ద్వారా ఇప్పటికే ఎంతోమంది లబ్ది పొందుతున్నారని తెలిపారు సిర్పూర్(టి)మండల ప్రజలు102 అంబులెన్స్ సేవలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని డిస్టిక్ మేనేజర్ నరేష్ యాదవ్ తెలిపారు.102 అంబులెన్స్ సర్వీస్ నిబద్ధతతో సేవలందిస్తూ ప్రజల ప్రశంసలు పొందుతున్నా రని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 102 పైలట్ గోపాల్ , డిస్టిక్ మేనేజర్ నరేష్ యాదవ్ తదితరులు పాల్గొ న్నారు.





# బాడీ బిల్డింగ్ పోటీలలో జిల్లా వాసి బంగారు పతకం సాధించడం అభినందనీయం

**జిల్లా కలెక్టర్ కె.హరిత**

**కొమురం భీం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి:** ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం నాలుగు జిల్లాల పరిధిలో నిర్వహించిన సింగరేణి క్లాసిక్ బాడీ బిల్డింగ్ -1 పోటీలలో కొమరం భీమ్ జిల్లా వాసి బంగారు పతకం సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భావన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, క్రీడల అధికారి మీనారెడ్డి, రవీందర్ లతో కలిసి సింగరేణి క్లాసిక్ బాడీ బిల్డింగ్ -1 పోటీలలో 65 కేజీల విభాగంలో బంగారు పతకం, మస్టర్ బెల్లంపల్లి, ఛాంపియన్ ఆఫ్ ది ఛాంపియన్ ఓరల్ టైటిల్ ను సాధించినందుకు శాలువాతో సత్కరించి ధ్రువపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సింగరేణి స్థాయి పోటీలలో పాల్గొని విజయం సాధించి జిల్లాకు, గిరిజన సంక్షేమ శాఖకు మంచి పేరు తీసుకురావడం అభినందనీయమని, భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో మరింత రాణించాలని తెలిపారు.

# దొరికిన చరవానిని అప్పగించిన బాలుడు

**అభినందించిన ఎస్.ఐ**



**జన్నారం,ఫిబ్రవరి13(ప్రజాజ్యోతి):** మండల కేంద్రానికి చెందిన గోలి చైతన్య చందు దంపతుల కుమారుడు గోలి మణికంఠ గురువారం రోజున క్రికెట్ ఆడి ఆడటానికి వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి వస్తున్న సమయంలో సెల్ ఫోన్ దొరకడంతో ఆ సెల్ ఫోన్ ను తండ్రి గోలి చందు కు అప్పగించగా,ఆయన దానిని తీసుకెళ్లి పోలీస్ స్టేషన్ లో ఎస్.ఐ గొల్లపల్లి అనూషకు అప్పజెప్పారు. సెల్ ఫోన్ పోగొట్టుకున్న యజమాని ఫోన్ చేయడంతో ఎస్సై అనూష ఆ యజమానిని పోలీస్ స్టేషన్ కి రమ్మని గోలి మణికంఠ చేతుల మీదుగా ఆ వ్యక్తికి అప్పగించారు. ఈ సందర్భంగా గోలి మణికంఠ ను ఎస్సై అనూష, చరవాణి యజమాని, పలువురు అభినందించారు

# ఘనంగా జాతీయ ఆంగ్ల దినోత్సవం

**దండేపల్లి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా దండేపల్లి మండల పరిధిలోని మామిడిపల్లి, తాళ్లపేట, గుడిరేవ్, వెల్గనూర్,దండేపల్లి తదితర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఆంగ్ల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. భారత కోకిల, ప్రముఖ కవయిత్రి సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని ఈ వేడుకలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఆంగ్ల భాషపై మక్కువ పెంచేలా పలు కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ అందరినీ ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు నిర్వహించి, వారిలోని ప్రతిభను వెలికితీశారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు నరేందర్,శ్రీనివాస్,అనిత, వెంకటమల్లు, వాణి,రాజశేఖర్ జెవేరియా తరుణం, రమేష్, జీవీ స్వప్న, నాగరాణి, కిషన్ రావు, సి.ఆర్.పి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కాంటాల పెత్తనం రైతు శ్రమకు తగిన ధర దొరుకుతుందా?



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్‌లో ప్రైవేట్ పత్తి దళారుల ఆధిపత్యం రైతుల కష్టానికి న్యాయం ఎప్పుడెప్పుడనేది గమనార్హం. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంగా పత్తి సీజన్ ప్రారంభమైన నాటినుంచి ప్రధాన రహదారికి ఇరువైపులా ప్రైవేట్ కాంటాలు వరుసగా ఏర్పడటం చర్చనీయాంశంగా మారింది. తాత్కాలిక షెడ్లు, తూకం యంత్రాలు, పెద్ద ఎత్తున నిల్వ చేసిన పత్తి కట్టలు చూస్తే ఇవి అధికారిక జిన్నింగ్ మిల్లులా అనిపిస్తున్నాయి. కానీ రైతులు చెబుతున్న వాస్తవ పరిస్థితి మాత్రం భిన్నంగా ఉందని తెలుస్తోంది. మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోళ్లు ప్రభుత్వం ప్రతి సంవత్సరం పత్తికి కనీస మద్దతు ధర ప్రకటిస్తుంది. అయితే ఆ ధర రైతులకు నిజంగా అందుతోందా అన్న ప్రశ్నకు సమాధానం మాత్రం నిరాశ కలిగించేలా ఉందని రైతులు వాపోతున్నారు. తేమ ఎక్కువగా ఉంది ఫైబర్ నాణ్యత తగ్గింది. మిశ్రమం ఉంది వంటి కారణాలు చూపుతూ క్వింటాల్‌కు వందల రూపాయలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అత్యవసరంగా నగదు అవసరం ఉన్న రైతులు ఆ తగ్గింపు ధరలకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని చెబుతున్నారు. పెరుగుతున్న సాగు ఖర్చులు పత్తి సాగు ఖర్చులు సంవత్సరానికొకసారి పెరుగుతున్నాయి. ఈ ఖర్చులన్నీ పెట్టి చివరికి సరైన ధర దక్కకపోతే రైతుల ఆర్థిక స్థితి దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తమవుతోంది.

**రహదారుల పక్కనే కాంటాలు ట్రాఫిక్ సమస్యలు**

ప్రధాన రహదారి పక్కనే పత్తి బండ్లు వరుసగా నిలిపి కొనుగోళ్లు జరపడం వల్ల ట్రాఫిక్‌కు ఆటంకం కలుగుతోందని స్థానికులు అంటున్నారు. పత్తి కట్టలు రహదారికి ఇరువైపులా పేరుకుపోవడం, ట్రక్కులు నిలిపి వేయడం వంటివి ప్రమాదాలకు దారితీసే అవకాశముందని చెబుతున్నారు. ఈ కాంటాలకు సరైన అనుమతులు ఉన్నాయా? తూకం యంత్రాలు ధృవీకరించబడ్డవేనా? అన్న అంశాలపై స్పష్టత లేకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోంది. అధికారుల పర్యవేక్షణ ఎక్కడ? రైతుల ప్రకారం, పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు సమగ్రంగా తనిఖీలు నిర్వహించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పత్తి కొనుగోళ్లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోలు చేసే దళారులపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారిక కొనుగోలు కేంద్రాలు సమయానికి పనిచేస్తే, వేగవంతమైన చెల్లింపులు ఉంటే రైతులు ప్రైవేట్ దళారుల వద్దకు వెళ్లరని వారు అభిప్రాయపడుతున్నారు. రైతుల కుటుంబాలపై ప్రభావం పత్తి రైతుల ఆదాయం ప్రధానంగా ఒకే సీజన్‌పై ఆధారపడుతుంది. ఆ సీజన్‌లోనే ధరలు తగ్గిపోతే కుటుంబాల ఆర్థిక స్థితి దెబ్బతింటుంది. పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, అప్పుల చెల్లింపులు ఇతర ఏదైనా ఖర్చులు పెరుగుతాయి. ఈ ఆదాయంపైనే ఆధారపడి ఉంటాయి. సరైన ధర రాకపోతే రైతులు అప్పుల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. రైతు సంఘాల ప్రధాన డిమాండ్లు మద్దతు ధరకు కట్టుబడి కొనుగోళ్లు జరిగేలా కఠిన పర్యవేక్షణ,అక్రమ ప్రైవేట్ కాంటాలపై తక్షణ చర్యలు తూకం యంత్రాల తనిఖీలు, పారదర్శకత,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది పెంపు రైతులకు తక్షణ చెల్లింపుల వ్యవస్థ పరిష్కారం ఏంటి?రైతులకు న్యాయం చేయాలంటే ప్రభుత్వ యంత్రాంగం చురుకుగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అంటున్నారు. జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి పత్తి కొనుగోళ్లను పర్యవేక్షించాలి. రైతులకు అవగాహన కల్పించి, అధికారిక మార్కెట్ యార్డుల్లోనే విక్రయించేందుకు ప్రోత్సహించాలి. మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హెచ్చరికలు జారీ చేయాలి. పత్తి రైతు కష్టం వృథా కాకుండా, న్యాయమైన ధర దక్కేలా చర్యలు తీసుకోవడం అత్యవసరం. లేదంటే ప్రైవేట్ దళారుల ఆధిపత్యం మరింత పెరిగి, రైతుల ఆర్థిక స్థితి సంక్షోభంలో పడే ప్రమాదం ఉందని జిల్లావాసులు కోరుతున్నారు.



## ఘనంగా బాడీ బిల్డింగ్ పోటీలు..... ఛాంపియన్ గా లక్ష్మణ్

**మంచిర్యాల, 13, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** స్కై జిమ్ ఆధ్వర్యంలో బెల్లంపల్లిలోని సింగరేణి కళావేదికలో గురువారం రాత్రి సింగరేణి క్లాసిక్ బాడీ బిల్డింగ్ పోటీలు ఘనంగా జరిగాయి. ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి ఖమ్మం,ఉమ్మడి వరంగల్ స్థాయిలో నిర్వహించిన ఈ బాడీ బిల్డింగ్ పోటీల్లో ఛాంపియన్ గా గుండం లక్ష్మణ్ ( స్కై జిమ్ బె ల్లంపల్లి) టైటిల్ సాధించారు. జూనియర్ ఛాంపియన్ గా కొలిపాక నితీష్ (సి సి సి ), బెల్లంపల్లి ఛాంపియన్ గా లక్ష్మణ్ టైటిల్ సాధించారు. 50 కిలోల విభాగంలో మునీష్,55 కిలోల విభాగంలో అనిల్,60 కిలోల విభాగంలో ఎం వెంకటేష్, 65 కిలోల విభాగంలో జి లక్ష్మణ్, 70 కిలోల విభాగంలో శిశిరుత్, 75 కిలోల విభాగంలో ముజామ్మి ఖాన్ 80 కిలోల విభాగంలో ఎన్ వెంకటేష్, 85 ప్లస్ విభాగంలో ఎండి సోయబ్ గెలుపొందారు. దాదాపు 100 మంది బాడీ బిల్డర్లు ఈ పోటీలో పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా మిస్టర్ ఇండియా రాజు, ఓరం సురేష్, నాగమల్లేశ్వరరావు, ఇంతియాజ్, శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అడిషనల్ ఎస్పీ రవికుమార్ జిమ్ నిర్వాహకులు పి.సదానందం,జె. చంద్రశేఖర్ జె. మురహరి రావు వెంకటేశ్వర్లు, గిరి ప్రసాద్, కుప్పిరాల విజయ్, మోబిన్ ఖాన్, జక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వ్యాఖ్యాతగా కె. నగేష్ వ్యవహరించారు.

# బొగ్గు పెన్షనర్లకు ప్రత్యేక కోల్ పెన్షనర్స్ పోర్టల్ ప్రవేశ పెట్టాలి

**సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు**

**మంచిర్యాల, 13, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** దేశవ్యాప్తంగా దాదాపు ఆరు లక్షల మందికి పైగా బొగ్గు పెన్షనర్లు అతి తక్కువ పెన్షన్ తో జీవిస్తున్నారు. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ పెన్షనర్లకు ఇపిఎఫ్ ఓ పోర్టల్ ద్వారా, రక్షణ శాఖ పెన్షనర్లకు డిజిటల్ యాక్సెస్ ద్వారా వారి పెన్షన్ పేమెంట్ ఆర్డర్,పెన్షన్ స్లిప్పు, పెన్షన్ స్టేట్మెంట్, రియల్ టైం పెన్షన్ క్రెడిట్ ట్రాకింగ్, బ్యాంక్ మరియు సంప్రదించే వివరాలు డిజిటల్ గా సౌకర్యం, ఇంటిగ్రేటెడ్ ఫిర్యాదుల పరిష్కార యంత్రాగం,జీవన్ ప్రమాణ యాప్ కు తప్పనిసరిగా లాగిన్ లేకుండా నేరుగా పోర్టల్ లో వీడియో వెరైఫికేషన్ ద్వారా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పిస్తున్నారు.బొగ్గు పెన్షనర్ల ఆధార్ నంబర్లు ఇప్పటికే పెన్షన్ బ్యాంక్ ఖాతా కు అనుసంధించబడింది. కావున ఈ డిజిటల్ యుగంలో బొగ్గు పెన్షనర్లకు ప్రత్యేక "కోల్ పెన్షనర్స్ పోర్టల్ ప్రవేశ పెట్టడం వలన వారు పెన్షన్ రాకపోతే సీఎంపిఎఫ్ ఆఫీసుల చుట్టూ, బ్యాంక్ లను సందర్శించకుండా వారి పెన్షన్ సమస్యలను పోర్టల్ ద్వారా అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు. ఈ విషయాల పై ఆల్ కోల్ ఇండియా పెన్షనర్స్ అసోసియేషన్ కన్వీనర్ పి.కె.రాథోర్ కేంద్ర కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఆర్గనైజేషన్ కమిషనర్ ధన్ బాద్ వారి లేఖ వ్రాసినందుకు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు రాళ్లబండి రాజన్న కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు.




## బొగ్గు పెన్షనర్లకు ప్రత్యేక కోల్ పెన్షనర్స్ పోర్టల్ ప్రవేశ పెట్టాలి

**సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు**

**మంచిర్యాల, 13, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** దేశవ్యాప్తంగా దాదాపు ఆరు లక్షల మందికి పైగా బొగ్గు పెన్షనర్లు అతి తక్కువ పెన్షన్ తో జీవిస్తున్నారు. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ పెన్షనర్లకు ఇపిఎఫ్ ఓ పోర్టల్ ద్వారా, రక్షణ శాఖ పెన్షనర్లకు డిజిటల్ యాక్సెస్ ద్వారా వారి పెన్షన్ పేమెంట్ ఆర్డర్,పెన్షన్ స్లిప్పు, పెన్షన్ స్టేట్మెంట్, రియల్ టైం పెన్షన్ క్రెడిట్ ట్రాకింగ్, బ్యాంక్ మరియు సంప్రదించే వివరాలు డిజిటల్ గా సౌకర్యం, ఇంటిగ్రేటెడ్ ఫిర్యాదుల పరిష్కార యంత్రాగం,జీవన్ ప్రమాణ యాప్ కు తప్పనిసరిగా లాగిన్ లేకుండా నేరుగా పోర్టల్ లో వీడియో వెరైఫికేషన్ ద్వారా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పిస్తున్నారు.బొగ్గు పెన్షనర్ల ఆధార్ నంబర్లు ఇప్పటికే పెన్షన్ బ్యాంక్ ఖాతా కు అనుసంధించబడింది. కావున ఈ డిజిటల్ యుగంలో బొగ్గు పెన్షనర్లకు ప్రత్యేక "కోల్ పెన్షనర్స్ పోర్టల్ ప్రవేశ పెట్టడం వలన వారు పెన్షన్ రాకపోతే సీఎంపిఎఫ్ ఆఫీసుల చుట్టూ, బ్యాంక్ లను సందర్శించకుండా వారి పెన్షన్ సమస్యలను పోర్టల్ ద్వారా అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు. ఈ విషయాల పై ఆల్ కోల్ ఇండియా పెన్షనర్స్ అసోసియేషన్ కన్వీనర్ పి.కె.రాథోర్ కేంద్ర కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఆర్గనైజేషన్ కమిషనర్ ధన్ బాద్ వారి లేఖ వ్రాసినందుకు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు రాళ్లబండి రాజన్న కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు.



# ఆర్థిక అభివృద్ధికి బ్యాంకులు నిరంతరం కృషి - ఆర్బిఐ ఏజీఎం రాములు

**మామిడిగూడ లో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు**

**ఆర్బిఐ ఏజీఎం, ఎల్డియం, టీజీబీ ఆర్ ఎం హాజరు**



**కాగజ్ నగర్ రూరల్: ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ రూరల్ మండలం మామిడిగూడ గ్రామంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఫైనాన్షియల్ లిట్రసి వీక్ - కేవైసీ కార్యక్రమాన్ని స్వయం సహాయక సంఘాలతో నిర్వహించగా ఆర్బీఐ ఏజీఎం రాములు హాజరై మాట్లాడుతూ వినియోగదారుల ఆర్థిక ఎదుగుదలకు బ్యాంకులు నిరంతరం కృషి చేస్తాయని అన్నారు. ప్రజల ఆర్థిక కార్యకలాపాలన్నీ బ్యాంకుల ద్వారానే నిర్వహించడం జరుగుతుంది కావున ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలన్నారు. అంతరాయం లేని బ్యాంకు సర్వీసుల అందించాలని ఆర్బీఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా మీ కేవైసీ - సురక్షితమైన బ్యాంకింగ్ కు తొలి అడుగు అనే నినాదంతో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఖాతాకు నామినీలను పెట్టాలని, కేవైసీ తప్పకుండా చేసుకొని సురక్షితమైన బ్యాంకు సేవలు పొందాలని అన్నారు. ఎల్డిఎం ఉత్పల్ కుమార్ ధాం మాట్లాడుతూ బ్యాంకులకు, వినియోగదారులకు మధ్య వారధిగా ఉంటూ బ్యాంకుల అన్ని రకాల సేవలు ప్రజలు పొందేందుకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు.కుటుంబ ఆర్థిక అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమన్నారు. టిజిబి ఆర్ఎం గిర్మోజీ నాయక్ మాట్లాడుతూ డబ్బు పొదుపు చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. బ్యాంకుల్లో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యక్తిగత సమాచారం గుర్తుతెలియని వ్యక్తులకు తెలుపవద్దని అన్నారు. డిపిఎం జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు సకాలంలో తీసుకున్న రుణాలను చెల్లించడం ద్వారా తిరిగి ఎక్కువగా రుణాలు పొందే అవకాశం ఉంటుందని అన్నారు. మావల్ల ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్స్ ఆర్థిక అక్షరాస్యతపై, అన్క్లైమేడ్ డిపాజిట్ గురించి, సామాజిక భద్రత పథకాలపై, డిజిటల్ పేమెంట్స్, సైబర్ మోసాలపై వివరించి తెలిపారు మరియు పొదుపుపై గేమ్ ఆక్టివిటీ రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్బిఓ ఆఫీస్ అధికారి పాపయ్య, టీజీబి అంకోలి మేనేజర్ శ్రీనివాస్, ఏపిఎం, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్స్ కమలాకర్, భూమన్న, సత్యనారాయణ, గ్రామ పెద్దలు హనుమంతరావు, మీరా బాయి, రాంబాయి, భాగీర్తబాయి మరియు స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ




**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి::** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. శు క్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్ లో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ప్రత్యేక అధికారి, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని బెల్లంపల్లి ఎ.సి.పి. రవికుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ లతో కలిసి సందర్శించి ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో ఒక ఇబ్బందిగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కొరకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ కొరకు అదనపు సిబ్బందితో కలిపి 66 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 132 మంది కౌంటింగ్ సహాయకులు, బెల్లంపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 19 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 37 మంది కౌంటింగ్ సహాయకులు, చెన్నూరు మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 10 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 20 మంది కౌంటింగ్ సహాయకులు, క్యాతనపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 24 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 48 మంది కౌంటింగ్ సహాయకులు, లక్సెట్టిపేట మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 9 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 18 మంది కౌంటింగ్ సహాయకులను రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 13, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. శు క్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్ లో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ప్రత్యేక అధికారి, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని బెల్లంపల్లి ఎ.సి.పి. రవికుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణలతో కలిసి సందర్శించి ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. ఓట్ల లెక్కింపు కొరకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ కొరకు అదనపు సిబ్బందితో కలిపి 66 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 132 మంది కౌంటింగ్ సహాయకులు, బెల్లంపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 19 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 37 మంది కౌంటింగ్ సహాయకులు, చెన్నూరు మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 10 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 20మంది కౌంటింగ్ సహాయకులు, క్యాతనపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 24 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 48 మంది కౌంటింగ్ సహాయకులు, లక్సెట్టిపేట మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 9మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 18 మంది కౌంటింగ్ సహాయకులను రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి ఏరియాలో పరిహార అటవీ పెంపకానికి భూసేకరణపై స్థల పరిశీలన.

**మందమర్రి, ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియాలో ప్రతిపాదిత రామకృష్ణాపూర్ ఉపరితల గని విస్తరణకు సంబంధించి పరిహార అటవీ పెంపకానికి అవసరమైన అటవీయేతర భూమి కేటాయింపుపై అటవీ శాఖ మరియు సింగరేణి సంస్థ అధికారులు స్థల పరిశీలన నిర్వహించారు.శ్రీరాంపూర్ ఏరియాలోని సింగపూర్ గ్రామంలో ఉన్న డంప్ భూమిని ఈ పరిహార అటవీ పెంపకానికి ప్రతిపాదించారు. భూమి భౌగోళిక స్థితి, మట్టి గుణాలు, నీటి లభ్యత తదితర అంశాలను అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు ప్రధాన ప్రధాన అటవీ సంరక్షక అధికారి సి. శరవణన్, ఉప అటవీ సంరక్షక అధికారి సంహిత, అటవీ సంరక్షక అధికారి యస్. శాంతారాం, మంచిర్యాల జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, అటవీ సలహాదారు మోహన్ చంద్ర పర్గెన్, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునుగంటి శ్రీనివాస్, ఎస్టేట్స్ జనరల్ మేనేజర్ లక్ష్మీపతి గౌడ్ పాల్గొన్నారు.

# క్యాతనపల్లిలో కాంగ్రెస్‌కు ఓటమి ఓటమి హెచ్చరిక

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి :** క్యాతనపల్లిలో అధికార కాంగ్రెస్ పార్టీకి ఎదురైన పరాజయం ఓటమి మాత్రమే కాదుపార్టీ నిర్మాణాత్మక బలహీనతలకు అద్దం పట్టిన తీర్పు. అధికారంలో ఉన్న పార్టీ స్థానికంగా ఇలా కూలిపోవడం యాదృచ్ఛికం కాదు. ఇది సమన్వయం లేని నాయకత్వం, స్పష్టత లేని వ్యూహం, బాధ్యతారాహిత్య రాజకీయాల ఫలితం.

**..పొత్తు ఎందుకు చిత్తు అయింది?**

కామ్రేడ్లతో కుదిరిన పొత్తు కాగితాలపైనే నిలిచిపోయింది. సిద్ధాంతపరమైన ఐక్యత లేకుండా కేవలం గణాంకాల కోసం కుదిరిన పొత్తు చివరకు ఓట్ల చీలికకే దారి తీసింది. కిందిస్థాయి కేడర్‌కు నమ్మకం కల్పించలేకపోయిన నాయకత్వం, పైస్థాయిలో మాత్రం ఒప్పందాల రాజకీయం నడిపింది. ఫలితంక్యాడర్‌లో గందరగోళం, ఓటర్లలో అనుమానం.

**జిల్లా అధ్యక్షుడి దూకుడునాయకత్వమా? లేక ఏకపక్ష ధోరణి?**

జిల్లా అధ్యక్షుడి వ్యవహారశైలి ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. కీలక నిర్ణయాలు చర్చించకుండా తీసుకోవడం, స్థానిక సీనియర్ నేతలను పక్కనబెట్టడం, అభ్యర్థుల ఎంపికలో సమగ్రత లేకపోవడంఇవి అంతర్గత అసంతృప్తిని రగిలించాయి. పార్టీ బలం కేడర్ అయితే, ఆ కేడర్‌ను అవమానించడం ఎంతవరకు సమంజసం?

**అభ్యర్థుల ఎంపికలో లోపాలు**

"గెలిచే సామర్థ్యం ఉన్నవారిని కాదు, దగ్గరి వారినే ఎంపిక చేశారు" అన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. మంత్రి వివేక్ కనుసన్నల్లో ఎంపిక జరిగిందన్న భావన పార్టీ శ్రేణుల్లో విభేదాలకు దారి తీసింది. ఎన్నికల్లో గెలుపు వ్యూహం కంటే వ్యక్తిగత సమీకరణాలు ప్రాధాన్యం పొందితే ఫలితం ఎలా ఉంటుందో క్యాతనపల్లి చూపించింది.

**మంత్రి పాత్రపట్టింపు లేని తీరా?**

స్థానిక సమస్యలపై స్పష్టమైన హామీలు లేకపోవడం, ఎన్నికల వేళ పూర్తి స్థాయి చురుకుదనం కనబరచకపోవడం కూడా ఓటర్లను దూరం చేసిన అంశాలే. అభివృద్ధి పనుల కంటే అంతర్గత గ్రూపు రాజకీయాలే ముందుకు రావడం ప్రజల్లో నిరాశ పెంచింది.

**కాంగ్రెస్ కనుమరుగవుతుందా?**

పార్టీ శ్రేణుల నుంచే ఇప్పుడు వినిపిస్తున్న ప్రశ్న ఇది. అధికారంలో ఉన్న పార్టీ స్థానికంగా బలహీనపడితే అది కేవలం ఓటమి కాదుభవిష్యత్తుకు సంకేతం. ఓటమి తర్వాత నిజాయితీగా ఆత్మపరిశీలన చేస్తే మార్గం ఉంది. కానీ అదే అహంకార రాజకీయాలు కొనసాగితే, క్యాతనపల్లి కేవలం ప్రారంభం మాత్రమే కావచ్చు.

క్యాతనపల్లి తీర్పు స్పష్టం చేసిందిఅధికారమే గెలుపు హామీ కాదు. ప్రజలు పనితీరును, వినయాన్ని, పారదర్శకతను కోరుకుంటారు. కాంగ్రెస్ పార్టీ ఈ సందేశాన్ని అర్థం చేసుకుంటేనే పునరుద్ధరణ సాధ్యం. లేకపోతే, అంతర్గత విభేదాలే పార్టీకి పెద్ద శత్రువులుగా మారతాయి. ఇప్పుడు ప్రశ్న ఒకటేకాంగ్రెస్ గుణపాఠం నేర్చుకుంటుందా? లేక అదే తంతు కొనసాగిస్తుందా? క్యాతనపల్లి ఫలితం ఒక హెచ్చరిక. దాన్ని సీరియస్‌గా తీసుకుంటే పునర్జన్మ. నిర్లక్ష్యం చేస్తే రాజకీయ కనుమరుగే.

# మేయర్ పీఠం దక్కెడెవరికి!

**-- ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ప్రజలు**

**-- మేయర్ పీఠంపై పలువురు కార్పొరేటర్ల ఆశలు**

**మంచిర్యాలరూరల్ ఫిబ్రవరి13(ప్రజాజ్యోతి):** మంచిర్యాల కార్పొరేషన్‌లో 60 డివిజన్లకు జరిగిన ఎన్నికల్లో 44 స్థానాలు గెలుచుకుని అధికారాన్ని కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు మేయర్ పీఠంపై పూర్తి ఆధిపత్యం సాధించినట్లే.అయితే అసలు రాజకీయ ఉత్కంఠ ఇప్పుడు మొదలైంది. మేయర్‌గా ఎవరిని ఎంపిక చేస్తారు? డిప్యూటీ మేయర్ బాధ్యతలు ఎవరికి అప్పగిస్తారు? అన్న ప్రశ్నలు పట్టణ ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి.మంచిర్యాల శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రభావం ఈ ఎంపికలో ఎంతవరకు ఉంటుందన్నదే ప్రధాన చర్చ. స్థానికంగా ఆయనకు విశేష పట్టున్నప్పటికీ,పార్టీ అధిష్ఠానం సమీకరణాలు వేరేలా ఉంటాయా? కుల,వర్గ,ప్రాంతీయ సమతుల్యతను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకుంటుందా?లేక ఎమ్మెల్యే సూచనలకే ప్రాధాన్యం ఇస్తుందా?అన్నది ఆసక్తికరంగా మారింది.ఫిబ్రవరి 16న పాలకవర్గాల ఏర్పాటు జరగనుండగా అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమై ఉంది.కానీ కాంగ్రెస్ పార్టీ ఇంకా మేయర్ అభ్యర్థిని అధికారికంగా ప్రకటించ కపోవడం అనేక అనుమానాలకు దారి తీస్తోంది. పార్టీ అంతర్గతంగా గట్టి పోటీ ఉందనే సంకేతాలు వినిపిస్తున్నాయి.గెలుపులో కీలకంగా పనిచేసిన నాయకులు తమకు అవకాశం ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నారనే ప్రచారం ఉంది.ఇదే సమయంలో ప్రజల్లో మరో సందేహం కూడా వ్యక్తమవుతోంది.44మంది కార్పొరేటర్ల మద్దతుతో బలమైన మెజారిటీ సాధించిన కాంగ్రెస్ పార్టీ, పారదర్శకంగా నాయకత్వాన్ని ప్రకటిస్తుందా?లేక గుంపుల రాజకీయాలు ప్రాధాన్యం సంతరించుకుంటాయా? మేయర్ పదవి అభివృద్ధి దిశగా ముందడుగు వేయించగల నాయకుడికి దక్కాలన్న ఆశ ప్రజల్లో ఉంది.మంచిర్యాల పట్టణం అభివృద్ధి,మౌలిక వసతులు,డ్రైనేజీ,రోడ్లు, తాగునీటి సమస్యలు వంటి అనేక అంశాలు పరిష్కారానికి ఎదురుచూస్తున్నాయి.కాబట్టి మేయర్ ఎంపిక కేవలం రాజకీయ పదవి కాదని, అది పట్టణ భవిష్యత్తును నిర్ణయించే కీలక నిర్ణయమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ముందు రెండు సవాళ్లు ఉన్నాయి.అంతర్గత అసంతృప్తి లేకుండా నాయకత్వాన్ని ఖరారు చేయడం.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే నాయకుడిని ఎంపిక చేయడం మేయర్,డిప్యూటీ మేయర్ పేర్లు ప్రకటించే వరకు ఉత్కంఠ కొనసాగుతూనే ఉంటుంది.అయితే ఒక విషయం స్పష్టంగా కనిపిస్తోంది 44 స్థానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఇది నాయకత్వ పరీక్ష.సరైన నిర్ణయం తీసుకుంటే మంచిర్యాల అభివృద్ధి దిశగా కొత్త అధ్యాయం ప్రారంభమవుతుంది లేకపోతే అంతర్గత రాజకీయాలు పట్టణ పరిపాలనపై ప్రభావం చూపే ప్రమాదం ఉంది.



# పాఠశాలలు పర్యావరణ కేంద్రాలుగా మారాలి

**మంచిర్యాల, 13, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** పాఠశాలలను పర్యావరణ కేంద్రాలుగా తీర్చిదిద్దినప్పుడే విద్యార్థుల్లో ప్రశాంతమైన వాతావరణం ఏర్పడి చదువుపై ఏకాగ్రత, ఆసక్తి పెరుగుతుందని పర్యావరణ వేత్త, సైకాలజిస్ట్, పీఎం శ్రీ పాఠశాల మెంటార్ గుండేటి యోగేశ్వర్ అన్నారు. పర్యావరణ రక్షణపై బాధ్యతాభావం విద్యార్థులలో చిన్ననాటి నుంచే అలవడు తుందన్నారు. మంచిర్యాల మండలం గుడిపేటలోని కేంద్రీయ విద్యాల యంలో "హరిత పాఠశాల విద్యార్థుల బాధ్యత వ్యక్తిత్వ వికాసం" అంశంపై శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పర్యావరణ క్లబ్ నిర్వహణ, విద్యార్థుల భాగస్వామ్యం అంశాలపై వివరించి సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థులను బృందాలుగా విభజించి పలు కార్యక్రమాలపై శిక్షణ ఇచ్చారు. అనంతరం పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో టైం మేనేజ్‌మెంట్, ఏకాగ్రత, లక్ష్యసాధన, పరీక్షల భయాన్ని దూరం చేసే పద్ధతులపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ దాంగే, కార్యక్రమ సమన్వయకర్త ఎస్. భాస్కర్, ఉపాధ్యాయులు చైతన్య, లోకేష్, నాగరాణి, సాయి లీల, ఎం. శరత్ చంద్ర, బి. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.

# విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు విధుల నుండి సస్పెండ్

**జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి**

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** పాఠశాల విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయడం జరిగిందనిజిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పెంచికల్ పేట మండలం చేడ్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న శ్రీనివాస్ విద్యార్థినులతో అసభ్య పదజాలంతో ఖసంభాషించి, అనుచితంగా ప్రవర్తించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేసిన ఫిర్యాదు మేరకు డిప్యూటీ డైరెక్టర్(ట్రైబల్ వెల్ఫేర్), ఆసిఫాబాద్ డి.ఎచ్.ఇ.డబ్ల్యు. విచారణ జరుపగా విద్యార్థినుల నుంచి వచ్చిన ఫిర్యాదు నిజమని తేలడంతో సదరు ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ, పోక్సో చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించడం జరిగిందని తెలిపారు. క్రమశిక్షణా చర్యలు ముగిసే వరకు,అభియోగాలకు సంబంధించిన అన్ని చర్యలను ముగించే వరకు ప్రజా ప్రయోజనం దృష్ట్యా ఉద్యోగి సస్పెన్షన్‌లో కొనసాగుతారని, ఉత్తర్వులు అమలులో ఉన్న కాలంలో సదరు ఉపాధ్యాయుడు ముందస్తు అనుమతి పొందకుండా ప్రధాన కార్యాలయం నుండి బయటకు వెళ్లకూడదని పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు నివారణ చర్యలు.

**పెంచికల్ పేట్ మండలం,ఫిబ్రవరి 13: ప్రజాజ్యోతి:** రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసులు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై అనిల్ కుమార్ మార్గదర్శకత్వంలో కస్తూర్బా పాఠశాల, ఎల్లూర్ ఆశ్రమ పాఠశాల, ఎల్లూర్ చర్చి చౌరస్తా మరియు పాత పోశమ్మ కూడలి ప్రాంతాల్లో ఈ బ్రేకర్లు అమర్చారు. ఈ ప్రాంతాల్లో విద్యార్థుల రద్దీ ఎక్కువగా ఉంటునశీదువల్ల అధిక వేగంతో వెళ్లే వాహనాల వేగాన్ని నియంత్రించడమే లక్ష్యంగా ఈ చర్య తీసుకున్నారు. "స్పీడ్ బ్రేకర్ల వల్ల పాఠశాల సమీపంలో ప్రమాదాలు తగ్గుతాయని ఆశిస్తున్నాం" అని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

# కాంగ్రెస్ అహంకారానికి ఓటరే బుద్ధి చెప్పాడు

- సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్



**మంచిర్యాల/రామకృష్ణాపూర్ , 13, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, సిపిఐబిఆర్ఎస్ పొత్తు విజయాన్ని ఎవరూ దెబ్బతీయలేరని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ స్పష్టం చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ రెండో సాధారణ ఎన్నికల ఫలితాల అనంతరం రామ కృష్ణాపూర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అహంకారానికి ఓటర్లే సరైన బుద్ధి చెప్పారని మండిపడ్డారు. సిపిఐబిఆర్ఎస్ పొత్తుతో సాధించిన విజయంపై కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, గెలిచిన అభ్యర్థులు కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నారనే వార్తల్లో ఎలాంటి నిజం లేదని తేల్చి చెప్పారు. క్యాతనపల్లిలో ఇరు పార్టీల సమన్వయంతోనే చైర్మన్, పాలక మండలి ఎన్నిక జరుగుతుందని వివరించారు. రాష్ట్ర పరిస్థితులు, జిల్లా రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా మరియు భారత్ రాష్ట్ర సమితి కలిసి పోటీ చేశాయని తెలిపారు. సింగరేణి బొగ్గు గనుల ప్రాంతంలో సిపిఐ, ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కు బలం లేదని హేళన చేసిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కు కార్మికులు తగిన సమాధానం ఇచ్చారని పేర్కొన్నారు. సిపిఐ, ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌ను తక్కువ అంచనా వేయడమే కాంగ్రెస్‌కు ఈ పరిస్థితి తీసుకొచ్చిందని విమర్శించారు. రామకృష్ణాపూర్ పరిధిలోని 22 వార్డుల్లో బిఆర్ఎస్ఎఐటియుసి శ్రేణులు సమన్వయంతో పనిచేసి అద్భుత విజయాన్ని సాధించాయని తెలిపారు. స్నేహధర్మానికి కట్టుబడి బిఆర్ఎస్‌తో కలిసి పోటీ చేశామని, కార్మిక వర్గంపై కాంగ్రెస్ అనుసరించిన వైఖరి వల్లే ప్రజలు ఇలాంటి చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని విశ్లేషించారు. ప్రజలు ఆశీర్వదించిన ఈ పొత్తును విమర్శించడం కాంగ్రెస్‌కు మంచిది కాదని హెచ్చరిస్తూ, ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# లక్సెట్టిపేట్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ కు పట్టం కట్టిన ప్రజలు

- 1 వ వార్డ్ గెలుపుతో బీజేపీకి పునాది
- 18 ఓట్ల తేడా తో వైస్ చైర్మన్ అభ్యర్థి ఓటమి
- 3 ఓట్ల తేడాతో మెట్టు కళ్యాణి రాజు ఓటమి
- గెలిచే గుర్రాలకు గండికొట్టిన రెబల్స్, బీజేపీ.



**లక్సెట్టిపేట, ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి):** రెండవ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికల్లో లక్సెట్టిపేట మున్సిపాలిటీ ప్రజలు కాంగ్రెస్ కే పట్టం కట్టారు. శుక్రవారం జరిగిన ఓట్ల లెక్కింపు ప్రక్రియలో కాంగ్రెస్ అభ్యర్థులు మెజారిటీ తో దూసుకెళ్లారు. మున్సిపాలిటీ లో మొత్తం 15 వార్డులుండగా 11 కాంగ్రెస్, 3 బీ ఆర్ ఎస్, 1 బీజేపీ గెలుపొందాయి. మొదటిసారి బీజేపీ తన ఖాతాను 1 వ వార్డ్ లో ఓపెన్ చేసింది. యువకుడు సిద్ధార్థ (బిట్టు ) బీజేపీ నుంచి గెలుపొంది బీజేపీ సీనియర్ నాయకులు అని చెప్పుకునే వారికే కాకుండా, కష్టపడితే ఫలితం వస్తుందని బీజేపీ పార్టీకి కూడా దిశ నిర్దేశం చేశాడు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ రెండవ వార్డ్ చైర్మన్ అభ్యర్థిని దొంత అంజలి భారీ మెజారిటీతో సమీప బీజేపీ అభ్యర్థి గోల్కొండ భూలక్ష్మిపై గెలుపొందారు. 3 వ వార్డ్ వైస్ చైర్మన్ అభ్యర్థి చల్లా నాగభూషణం 18 ఓట్ల మెజారిటీతో బీఆర్ఎస్ అభ్యర్థి పెట్టెం తిరుపతి చేతిలో ఓడిపోయారు. 4 వ వార్డ్ నుంచి మోత్కూరి రాజేశ్వరి వెంకటస్వామి గౌడ్, 5 వ వార్డ్ నుంచి శనిగారపు చిన్నయ్య, 6 వ వార్డ్ నుంచి తోట సువర్ణ, 7 వ వార్డ్ నుంచి బోడ రాజేంద్ర ప్రసాద్, 9 వ వార్డ్ నుంచి రాజలింగు, 10 వ వార్డ్ నుంచి పెండెం పద్మ - రాజు, 11 వ వార్డ్ నుంచి సూరం చంద్రమౌళి, 12 వ వార్డ్ పర్వీన్ సుల్తానా -ఆరీఫ్, 13 వ వార్డ్ నుంచి బిరుదుల సత్యనారాయణ, 15 వ వార్డ్ నుంచి గోప సుజాత -రమేష్ కాంగ్రెస్ నుంచి గెలుపొందారు. కాగా, 8 వ వార్డ్ నుంచి రాందేని జమున-కుమార్, 14 వ వార్డ్ నుంచి మైలారపు సుధాకర్ లు బీ ఆర్ ఎస్ నుంచి గెలుపొందారు. ప్రజలు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పై నమ్మకంతో అభివృద్ధి హామీల అమలు కోసమే కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.

# మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక బస్సులు

**మంచిర్యాల, 13, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల ఫిబ్రవరి 14 నుంచి 17 వరకు వేలాది భక్తులు జాతరకు హాజరవుతారని అంచనా వేసి ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు మంచిర్యాల డిపో మేనేజర్ తెలిపారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా మహాశివరాత్రి పండుగ సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండనుండటంతో, అదనంగా ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రయాణం సాఫీగా సాగేలా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. అంతేకాదు ప్రయాణికుల రద్దీ, అవసరాన్ని బట్టి అదనపు బస్సులు, సిబ్బంది నియామకం, భద్రతా చర్యలను కూడా చేపట్టినట్లు తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# పెద్దపల్లి అభివృద్ధికి వంశీకృష్ణ కృషి

- కేంద్ర మంత్రితో కీలక భేటీ



**మంచిర్యాల, 13, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో పెద్దపల్లి ప్రాంత అభివృద్ధి, ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో రహదారి కనెక్టివిటీ మెరుగుదలపై కీలక చర్చలు జరిగాయి. పర్యావరణ, అటవీ అనుమతుల కారణంగా పెండింగ్‌లో ఉన్న రహదారి ప్రాజెక్టుల అంశాన్ని ఎంపీ వంశీకృష్ణ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో ప్రజల రాకపోకలు, అత్యవసర సేవలు, విద్య,ఆరోగ్య సదుపాయాలకు ఈ రహదారి ప్రాజెక్టులు అత్యంత అవసరమని ఆయన వివరించారు.

**పెండింగ్‌లో ఉన్న ప్రధాన రహదారి ప్రాజెక్టులు......**

మల్లంపేట్ నక్కలపల్లి (4.45 కి.మీ), కోటపల్లి మండలం, రాజారాం బబ్బేరచెలుక (2.14 కి.మీ), కోటపల్లి మండలం, చిన్నరాస్పల్లి వేమనపల్లి (వయా నగారా, లింగాల, ఎటపల్లి) (7.127 కి.మీ), వేమనపల్లి ప్రాంతం, రాచర్ల అంజనగుట్ట మీదుగా వేమనపల్లి, అల్గావ్, రొయ్యపల్లి, సిర్సా, అన్నారం (10.604 కి.మీ), వేమనపల్లి ఫారెస్ట్ బెల్ట్, బొప్పారం అల్గావ్ (5.08 కి.మీ), కోటపల్లి మండలం, పార్పల్లి కవర్‌కోతపల్లి (3.69 కి.మీ), కోటపల్లి మండలం, ఈ రహదారి ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అటవీ, పర్యావరణ అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని ఎంపీ వంశీకృష్ణ గారు కోరారు. ప్రాజెక్టులు అమలులోకి వస్తే గ్రామీణాభివృద్ధి వేగవంతమవడంతో పాటు ప్రజలకు మెరుగైన కనెక్టివిటీ అందుబాటులోకి వస్తుందని స్పష్టం చేశారు. పెద్దపల్లి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న వంశీకృష్ణ, కేంద్ర, రాష్ట్ర సమన్వయంతో ఈ సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్, సంబంధిత అంశాలను సమగ్రంగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# బంబరలో వెలుగుల సంబరం

## గ్రామాన్ని మెరిసించిన కొత్త వీధి దీపాలు

**కొమురం భీం జిల్లా, ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్, ఫిబ్రవరి 13:** వాంకిడి మండలంలోని బంబర గ్రామంలో రాత్రివేళల చీకటి సమస్యకు చెక్ పడింది. చాలాకాలంగా ప్రధాన వీధులు, అంతర్గత రహదారులు చీకటిలో మునిగిపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు రాత్రి వేళల్లో రాకపోకలకు అసౌకర్యంగా భావించేవారు. ఈ సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ గ్రామ పంచాయతీ నిధులు మరియు ప్రభుత్వ పథకాల సహకారంతో కొత్త ఎల్ఈడి వీధి దీపాలను ఏర్పాటు చేయించారు. దీపాలు వెలిగిన వెంటనే గ్రామంలో భద్రత మెరుగుపడటంతో పాటు గ్రామానికి అందం కూడా చేకూరిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి దిశగా ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# ఆర్థిక అభివృద్ధికి బ్యాంకులు నిరంతరం కృషి - ఆర్బిఐ ఏజీఎం రాములు


ఫిబ్రవరి 13, సిర్పూర్ (టి) నియోజకవర్గం, ప్రజా జ్యోతి: ఆదిలాబాద్ రూరల్ మండలం మామిడిగూడ గ్రామంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఫైనాన్షియల్ లిట్రసి వీక్ – కేవైసీ కార్యక్రమాన్ని స్వయం సహాయక సంఘాలతో నిర్వహించగా ఆర్బీఐ ఏజీఎం రాములు హాజరై మాట్లాడుతూ వినియోగదారుల ఆర్థిక ఎదుగుదలకు బ్యాంకులు నిరంతరం కృషి చేస్తాయని అన్నారు. ప్రజల ఆర్థిక కార్యకలాపాలన్నీ బ్యాంకుల ద్వారానే నిర్వహించడం జరుగుతుంది కావున ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలన్నారు. అంతరాయం లేని బ్యాంకు సర్వీసుల అందించాలని ఆర్బిఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా మీ కేవైసీ – సురక్షితమైన బ్యాంకింగ్ కు తొలి అడుగు అనే నినాదంతో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఖాతాకు నామినీలను పెట్టాలని, కేవైసీ తప్పకుండా చేసుకొని సురక్షితమైన బ్యాంకు సేవలు పొందాలని అన్నారు. ఎల్డిఎం ఉత్పల్ కుమార్ ధాం మాట్లాడుతూ బ్యాంకులకు, వినియోగదారులకు మధ్య వారధిగా ఉంటూ బ్యాంకుల అన్ని రకాల సేవలు ప్రజలు పొందేందుకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు.కుటుంబ ఆర్థిక అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమన్నారు. టిజిబి ఆర్ఎం గిర్మాజీ నాయక్ మాట్లాడుతూ డబ్బు పొదుపు చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. బ్యాంకుల్లో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.



వ్యక్తిగత సమాచారం గుర్తుతెలియని వ్యక్తులకు తెలుపవద్దని అన్నారు. డిపిఎం జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు సకాలంలో తీసుకున్న రుణాలను చెల్లించడం ద్వారా తిరిగి ఎక్కువగా రుణాలు పొందే అవకాశం ఉంటుందని అన్నారు. మావల్ల ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్స్ ఆర్థిక అక్షరాస్యతపై, అన్క్లైమేడ్ డిపాజిట్ గురించి, సామాజిక భద్రత పథకాలపై, డిజిటల్ పేమెంట్స్, సైబర్ మోసాలపై వివరించి తెలిపారు మరియు పొదుపుపై గేమ్ ఆక్టివిటీ రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్బిఐ ఆఫీస్ అధికారి పాపయ్య, టీజీబి అంకోలి మేనేజర్ శ్రీనివాస్, ఏపిఎం, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్స్ కమలాకర్, భూమన్న, సత్యనారాయణ, గ్రామ పెద్దలు హనుమంతరావు, మీరా బాయి, రాంబాయి, భాగీర్థబాయి మరియు స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతుబిడ్డ డాక్టర్ తిరుపతి పటేల్ సాయిరే కు ఉస్మానియా నుండి ఇంగ్లీషులో డాక్టరేట్

ఫిబ్రవరి 13, సిర్పూర్ (టి) నియోజకవర్గం ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ సిర్పూర్(టి) నియోజకవర్గం లోని చింతల మానేపల్లి మండలం అనే మారుమూల గిరిజన గ్రామంలో మధ్యతరగతి రైతు సాయిరే నాగేష్ పటేల్, లక్ష్మి దంపతులకు జన్మించిన డాక్టర్ తిరుపతి పటేల్ సాయిరే ఉస్మానియా నుంచి ఇంగ్లీషులో డాక్టరేట్ అందుకున్నారు. విద్యా వెలుగు దారి ఆ వెలుగుతో ఏ అంధకారాన్నైనా తొలగించవచ్చని తన నిత్య జీవితంలో నిరూపిం చిన మారుమూల గ్రామానికి చెందిన చింతల మానేపల్లి మారుమూల గిరిజన గ్రామానికి చెందిన ఏకైక వ్యక్తి తిరుపతి పటేల్ సాయిరే, ఈ ప్రాంతం నుంచి ఇంగ్లీష్ భాషలో డాక్టరేట్ పొందిన తొలి వ్యక్తిగా నిలిచారు.కష్టాల మధ్య ప్రారంభమైన విద్యా ప్రయాణం చిన్న వయసులోనే తల్లిదండ్రు లను కోల్పోయి అనాధాశ్రమంలో ఉంటూ చదువే జీవితానికి మార్గమని నమ్మి ముందుకు సాగారు. చింతల మానేపల్లిలో ప్రాథమిక విద్య పూర్తి చేసి, సిర్పూర్ (టి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి వరకు, కాగజ్‌నగర్ జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. విద్యార్థి దశలోనే ఎన్ సి సి,ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని జాతీయ స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో అనేక బహుమతులు సాధించారు. విశ్వవిద్యాలయ స్థాయి ఎదుగుదల తో పాటు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో ఎం.ఏ. (ఇంగ్లీష్), బి.ఎడ్ పూర్తి చేశారు. అనంతరం ఇంగ్లీష్ తో పాటు ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ నుండి పి జి డి టి ఈ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ కమ్యూనికేట్ ఇంగ్లీష్ పూర్తి చేశారు. ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లా లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా సేవలందిస్తున్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి నాయకుడిగా మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త కొత్తపల్లి జయశంకర్ మార్గదర్శకత్వంతో ప్రొఫెసర్ కోదండరాం హరగోపాల్



నాగేశ్వర్ వంటి ప్రముఖుల స్ఫూర్తితో ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. పరిశోధనకు అంతర్జాతీయ గుర్తింపుగా 2019లో నిర్వహించిన వైసెస్ అన్ హార్డ్ ఇండిజినోస్ అదేవిధంగా ట్రైబల్ లిటరేచర్ ఇన్ ఇంగ్లీష్ అనంతరం ఇంగ్లీష్ ట్రాన్స్‌లేషన్ అంతర్జాతీయ సదస్సులో ఆదివాసి గిరిజన భాష సంస్కృతి జీవన విధానంపై సమర్పించిన పరిశోధన పత్రానికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ఈ పరిశోధనకు ప్రఖ్యాత అమెరికన్ రచయిత్రి నెగ్రూహ ఫుల్ బ్రైట్ ఫెలో అదేవిధంగా మసాచు సెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ చరిష్టిన నికోలే ప్రశంశాలు అందించారు. గ్రామీణ యువత ఉపాధి అవకాశాలు, ఐ సి టి ద్వారా ఆంగ్ల భాషా నైపుణ్యాల అభివృద్ధి, భాషా అవరోధాల కారణంగా కెరీర్ అవకాశాలు కోల్పోతున్న ప్రొఫెషనల్ గ్రాడ్యుయేట్ల సమస్యలపై అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధన పత్రాలు సమర్పించారు. ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ నుండి యూజింగ్ ఐసెట్ టు ఎనేబుల్ లాంగ్వేజెస్ స్కిల్స్ ఇన్ క్రేటింగ్ ఎంప్లోఎబిలిటీ ఫర్ ప్రొఫెషనల్ రూలర్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ అనే అంశంపై ప్రొఫెసర్ అశోక్ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ పొందారు.కేంద్ర విద్యా అదేవిధంగా మానవ వనరుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మహాత్మా గాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్ నిర్వహించిన డాక్టర్ ఫెలోషిప్ ప్రోగ్రాం కు దేశవ్యాప్తంగా ఎంపికైన 20 మందిలో ఒకరిగా తెలంగాణ నుంచి ఎంపికైన ఏకైక వ్యక్తిగా గుర్తింపు పొందారు.

# 5వమహా శివరాత్రి రణవెల్లి లో మహోత్సవం.

చింతల మానేపల్లి :ఫిబ్రవరి 13,(ప్రజాజ్యోతి ): కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి మండలం రణ వెల్లి గ్రామములోని శ్రీ శ్రీ శ్రీ హనుమాన్ దేవాలయం లో 5వ మహా శివరాత్రి మహోత్సవం 2026ఫిబ్రవరి 14నుండి 17వరకు నిర్వహించబడును. సమస్త భక్త మహాశయులు మహా శివ రాత్రి మహోత్సవంభక్తులందరు, సాదు సంతులు విచ్చేసి శ్రీ శివ పార్వతుల, వీరా హనుమాన్ దివ్య ఆశీస్సులు పొందాలని కమిటీ నిర్వాహకులు కోరారు.

# ఎలుగుబంటి సంచారం జాగ్రత్త



బోథ్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి): బోథ్ ప్రాంత అడవులలో ఎలుగుబంటి సంచరిస్తున్నట్లుగా శుక్రవారం ఎఫ్ఎస్ఓ ముంతాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు జాగ్రత్తలను ప్రజలకు సూచించారు. ముఖ్యంగా ఉపాధి కూలీలకు పనిచేస్తున్న సమయంలో అడవిలో జాగ్రత్తగా ఉండాలని గుంపులు గుంపులు గానే ఉంటూ పనులు కొనసాగించుకోవాలని సూచించారు. అలాగే తునికాకు సేకరణకు అడవిలోకి ఎవరు వెళ్ళవద్దని తెలిపారు. ఎలుగుబంటి కాకుండా పులి చిరుతపులులు సైతం మన ప్రాంతంలో సంచరిస్తున్నట్లుగా తెలిపారు. దీంతో ఎవరు కూడా అడవిలోకి వెళ్ళవద్దని ప్రమాదం బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ బి ఓ రాదే శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

# నిర్మల్ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం

**చైర్మన్,వైస్ చైర్మన్ లు గా అప్పల కావ్య,గణేష్ చక్రవర్తి దంపతులు**

ఖానాపూర్ ఫిబ్రవరి 13( ప్రజా జ్యోతి ) : నిర్మల్ జిల్లాలోని నిర్మల్ మున్సిపాలిటీలో శుక్రవారం జరిగిన ఓట్ల లెక్కింపులో లాజిక్ ఫిగర్ దాటి కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంది నిర్మల్ మున్సిపాలిటీలో 42 వార్డులు కాగా అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులు 25 మంది గెలుపొందారు బిజెపి 14 వార్డులు కైవసం చేసుకోగా ఎంఐఎం 2 స్థానాలు కాగా అత్యంత ధనీయంగా 1 స్థానానికే బిఆర్ఎస్ పరిమితమైంది దీంతో మొదట కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జుపటేల్ ఎన్నికల సందర్భంలో చైర్మన్ అభ్యర్థిగా అప్పల కావ్య వైస్ చైర్మన్ అభ్యర్థిగా నిర్మల్ మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి వైస్ చేర్మెన్ గా మున్సిపల్ పీఠాన్ని చేదక్కించుకోబోతున్నారు నిర్మల్ నియోజకవర్గంలో నిర్మల్ పట్టణానికి చెందిన బిజెపి పార్టీ అసెంబ్లీ ప్రతిపక్ష నేత శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రాతినిత్యం వహిస్తున్నా మున్సిపాలిటీలోని 42 కౌన్సిలర్ స్థానాల్లో 14 కే పరిమితం కాగా టిఆర్ఎస్ 1 స్థానం కేవలం ఎంఐఎం 2 స్థానాలకు పరిమితం కావడం గమనార్హం.



నిర్మల్ మున్సిపల్ చైర్మన్ అప్పల కావ్య

# ఖానాపూర్ మున్సిపాలిటీలో మిశ్రమ ఫలితాలు

**ఖానాపూర్ ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో మిశ్రమ ఫలితాలే దక్కాయి నిర్మల్ జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిళాల ఆధ్వర్యంలో ఓట్ల లెక్కింపు భారీ బందోబస్తు మధ్య జరిగింది ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీకి చెందిన 12 వార్డుల్లో 3 అధికార కాంగ్రెస్ పార్టీకి దక్కగా 1 స్వతంత్ర అభ్యర్థి గెలుపొంది వెంటనే కాంగ్రెస్ లో చేరడంతో నాలుగు చేరింది మొదటినుంచి పుంజుకున్న బిజెపి పార్టీ గతంలో 1ఒక్కటితో సరపెట్టు కోగా నేడు 4 కు పెంచుకోగలిగింది బి ఆర్ఎస్ పార్టీ సైతం, 4గురు కౌన్సిలర్లను గెలుచుకొని 12 లో తలా 4 చొప్పున అందులో ఖానాపూర్ మున్సిపాలిటీలో పడిపోయింది.1 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి గొర్రె తిరుమల 336 ఓట్లు రాగా సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పై 31 మెజార్టీతో గెలుపొందింది అలాగే 2 వార్డులో చెందిన తాళ్లపల్లి రాజ గంగన్న 583 ఓట్లు రాగా సమీప కాంగ్రెస్ అభ్యర్థిపై 205 భారీ మెజార్టీతో గెలుపొందారు3 వార్డులో అనూహ్యంగా స్వతంత్ర అభ్యర్థి సాజిద బేగం జమల్ కురిషి 370 ఓట్లు పొంది సమీప బిజెపి అభ్యర్థిపై 21 ఓట్ల మెజార్టీతో గెలువగా 5 వార్డులో బి ఆర్ఎస్ అభ్యర్థి మేసా పోసానికి 458 ఓట్లు రాగా కేవలం నాలుగు ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి నేత పవిత్ర శ్యామ్ లపై గెలుపొందింది 6 వార్డులో అత్యంత ఉత్కంఠగా సాగిన బిజెపి బిఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థుల్లో బి ఆర్ఎస్ అభ్యర్థి మహమ్మద్ సోయాబ్ 453 ఓట్లతో సమీప బీజేపీ అభ్యర్థి పై 75 ఓట్ల తేడాతో గెలుపొందారు 7వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి నిమ్మల రమేష్ 300 ఓట్లు సాధించి బిజెపి అభ్యర్థి పై స్వల్ప 12 ఓట్ల తేడాతో గెలుపొందారు 8 వ వార్డులో బిజెపి మహిళా అభ్యర్థి బొప్పారపు సత్యవతి 524 ఓట్లు రాగా సమీప కాంగ్రెస్ అభ్యర్థి పై 123 ఓట్లతో గెలుపొందింది 9వ వార్డుకు చెందిన అంకం మౌనిక మహేందర్ బిజెపి అభ్యర్థి సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పై 117 ఓట్లతో గెలుపొందారు 10 వార్డులో బండి పల్లి సింధుజ ప్రకాష్ గౌడ్ 439 ఓట్లు రాగా సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పై 116 ఓట్ల తేడాతో గెలుపొందారు 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి



చిన్నం సత్యనారాయణ (రాజుర సత్యం ) కాంగ్రెస్ అభ్యర్థి 685 కోట్లతో సమీప బిజెపి అభ్యర్థి పై 178 ఓట్లతో గెలుపొందడం గమనార్హం పట్టణంలో గల కాంగ్రెస్ ఎతర పార్టీలన్నీ, జేఎసిలు ఒకటైన రాజురా సత్యం గెలుపును అడ్డుకోలేకపోయారు12 వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి తొడసం ఇందిరా 554 ఓట్లతో సమీప కాంగ్రెస్ అభ్యర్థిపై 126 మెజార్టీతో గెలుపొందారు.

### తారుమరైన ఖానాపూర్ మున్సిపల్ ఫలితాలు

అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించి ఖానాపూర్ మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామన్న స్థానిక శాసనసభ్యులు నిర్మల్ జిల్లా అధ్యక్షులువెడ్మ బొజ్జు పటేల్, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రితీష్ కాషాయ జెండా

బి ఆర్ ఎస్ పార్టీ గులాబీ జెండాలా ఎగరవెతలు అసెంబ్లీ ఇన్చార్జ్ జాన్సన్ నాయక్ ల వ్యూహ ప్రతి వ్యూహాలు బెడిసి కొట్టి ఫలితాలు తార్మారై తల 4 సీట్లకు పరిమితమై ఏపార్టీకి సరైన దక్కలేదు దింతో పీఠాన్ని దక్కించుకునే ప్రయత్నంలో తలమునకలు అవుతున్నట్టు తెలిసింది 12 లో 3 కాంగ్రెస్ స్వతంత్ర అభ్యర్థి కలిపి 4 బి ఆర్ ఎస్ 4 బీజేపీలు 4 ఉండగా అధికార కాంగ్రెస్ పార్టీతో పొత్తు బి ఆర్ ఎస్ బిజెపి లు ససే మీరా కల్వక పోగా బిజెపి బిఆర్ఎస్ లో కలిసి ఖానాపూర్ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది తలో రెండున్నర సంవత్సరాలు చైర్మన్ వైస్ చైర్మన్ ల దక్కించుకొని పాలకవర్గం ఏర్పాటు చేస్తారని ఊహాగానాలు పట్టణంలో చెలరేగాయి ఫలితం ఎలా ఉండబోతుందో 16 తేదీ వరకు వేచి చూడాల్సిందే నని పరిశీలకులు భావిస్తాం



## అమ్మవారిని దర్శించుకున్న రైల్వే అధికారులు

**బాసర,ఫిబ్రవరి13(ప్రజా జ్యోతి):** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే సేఫ్టీ కమిషనర్ మాధవి మరియు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రణధీర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయానికి చేరుకున్న వీరిని ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు అనంతరం అమ్మవారిని దర్శించుకొని కుంకుమార్చన పూజను నిర్వహించారు ఆలయ వేద పండితులు అమ్మవారి ప్రసాదాన్ని వేద ఆశీర్వచనం అందించారు వీరి వెంట రైల్వే అధికారులు ఆలయ అధికారులు ఉన్నారు



# 108 వాహనాన్ని తనిఖీ చేసిన అధికారులు

**బాసర, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** బాసర మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 108 వాహనాన్ని శుక్రవారం ఈఎంఆర్ఐ మేనేజర్ జనార్ధన్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు మేనేజర్ జనార్ధన్ కోఆర్డినేటర్ లింగాచారి అంబులెన్స్ లో సరిపడా పరికారాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో 108 స్టాప్ ఈఎంటి నవీన్ పైలెట్ వెంకట్ తదితరులు ఉన్నారు



## ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థుల ఆశలు గల్లంతు

### నిరాశ నిస్రుహాలో గెలిచి ఒక్కరు ఓడి ఇద్దరు

**ఖానాపూర్ ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి ):** ఖానాపూర్ మున్సిపాలిటీలో అనూహ్య రీతిలో ఫలితాలు వెలువడడంతో చైర్మన్ అభ్యర్థులుగా పెట్టుకున్న ఆశలు గల్లంతయ్యాయి కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ 12 వార్డుల్లో తల 4 గురితో సరిపెట్టుకున్నారు అయితే చైర్మన్ పదవి ఆశించి బరిలోకి దిగిన బిజెపి అభ్యర్థి3వార్డులో మాజీ ఎంపీపీ ఆకుల శోభారాణి శ్రీనివాస్ స్వతంత్ర అభ్యర్థి సాజిదా బేగం జమాల్ కురిషిలపై కేవలం 21 ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోయారు మొదటినుంచి బిఆర్ఎస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా ప్రచారంలో నిలిచి పట్టణంలోని 4 వార్డ్లో తోట సుమిత రామ్ పోటీ చేసి మూడో స్థానానికి పరిమితమైబిజెపి అభ్యర్థి తో ఓటమిపాలయ్యారు ఎన్నికల్లో గెలవకపోవడంతోఅదృష్టం చేజారిపోయిందని నిరాశలో ఇద్దరూ అభ్యర్థులు ఉండగా అధికార పార్టీకి చెందిన అభ్యర్థి చిన్నం సత్యనారాయణ (రాజు రా సత్యం ) బిజెపి అభ్యర్థి ఎనిగందుల నారాయణపై 178 ఓట్ల తేడాతో గెలిచి పోరంలేక నిరాశకు లోన్ అవుతున్నట్లు తెలిసింది తాను ఒకటి తలచితే దైవం ఒకటి తల్చిందన్న నానుడి సత్యం ఈ ముగ్గురి అభ్యర్థులకు ఓడిన గెలిచిన.తలరాతలు సక్రమంగా ఉంటేనే పదవి దక్కుతుందన్న పెద్దల మాట సద్ధి ముటా కోల్పోయిందని స్థానిక పట్టణ ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. రానున్న 16వ తేదీ పాలకవర్గం ఏర్పాటు వరకు ఏం జరగనుందో వేచి చూడాల్సిందే

# నిర్మల్ బల్దియాలో హస్తం హవా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 13 ,( ప్రజాజ్యోతి )** నిర్మల్ మున్సిపల్ లో జరిగిన ఎన్నికల ఫలితాల్లో హస్తం ఎక్కువ వార్డులను గెలిచి తన హవాను చాటుకుంది. కాంగ్రెస్ పార్టీ ఊహించినట్టుగానే మెజార్టీ సీట్లను కైవసం చేసుకుంది. మరోసారి కాంగ్రెస్ నిర్మల్ పుర పీఠాన్ని చే జిక్కించుకో వడానికి మార్గం సుగమం చేసుకుంది. అధిష్ఠానం నుంచి చైర్మన్ గా గ్రీన్ సిగ్నల్ అందుకున్న అప్పుల గణేష్ పావులు కదిపి తన వాళ్ల గెలుపును సులభం చేశారు .కాంగ్రెస్ అభ్యర్థులకు నియోజక ఇంచార్జీ శ్రీహరిరావు, మాజీ మంత్రులు వేణుగోపాలాచారి, అల్లోల ఇంద్రజిత్ రెడ్డిలు ప్రచారం చేయడం మరింత కలిసోచ్చిందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. నిర్మల్లో భారతీయ జనతాపార్టీ ఆదరణ చెక్కు చెదరలేదని మరో మారు ఓటర్లు రుజువు చేశారు .10 వార్డులలో గెలిచి అభ్యర్థులు తమ సత్తాచాటారు. ఎంఎల్ఏ మహేశ్వర రెడ్డి మరింత సమయాన్ని కేటాయించి నట్లయితే మరిన్ని వార్డులు గెలిచేదని విశ్లేషకులు అంటున్నారు .బిఆర్ఎస్ రెండు సీట్లను కైవసం చేసుకోగా .ప్రభావితం చూపుతుందనుకున్న ఎంఐఎం రెండవ వార్డుల్లో గెలిచింది.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ కౌంటింగ్ ప్రక్రియ

### కలెక్టర్ అభిలాషా అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 13 ,( ప్రజాజ్యోతి ):** జిల్లాలో మున్సిపల్ కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాషా అభినవ్ తెలిపారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొన్న సిబ్బంది క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసి మొత్తం ప్రక్రియను సాఫీగా పూర్తి చేశారని కలెక్టర్ అభినందించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించడం వలన కౌంటింగ్ విజయవంతమైందని వెల్లడించారు. ఈ సందర్భంగా కౌంటింగ్‌లో పాల్గొన్న సిబ్బంది, భద్రతా సిబ్బంది, సంబంధిత అధికారులందరికీ కలెక్టర్ ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపారు.



# సైబర్ మోసాలు - అక్షరాస్యతపై అవగాహన

**టీజీబీ - నాబార్డ్ - రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో**



**నేరడిగొండ ఫిబ్రవరి 13( ప్రజాజ్యోతి):** బొరిగాం గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ( డిజిబి), నాబార్డ్ మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( ఆర్బిఐ ) సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రాథోడ్ వినేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు గ్రామీణ ప్రజలు, రైతులు, ద్వాక్రా సంఘాల మహిళలకు బ్యాంకింగ్ సేవలు, రుణ సదుపాయాలు, బీమా పథకాలు మరియు సైబర్ భద్రత అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. సదస్సులో టీజీబీ మేనేజర్ విజిత్ దీక్షిత్ మాట్లాడుతూ, పంట రుణాలు (కిసాన్ క్రెడిట్ కార్డ్) సకాలంలో పునరుద్ధరించుకోవడం, క్రమం తప్పకుండా చెల్లించడం ద్వారా రైతులకు వడ్డీ రాయితీలు లభిస్తాయని తెలిపారు. సమయానికి రుణాలు చెల్లించే వారికి వడ్డీ రేటు 3 శాతానికి పరిమితమవుతుందని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీ పథకాల ప్రయోజనాలు కూడా నిబద్ధతతో రుణాలు చెల్లించే రైతులకు సులభంగా వర్తిస్తాయని చెప్పారు. బ్యాంకు ఖాతాల్లో కనీస నిల్వను ఉంచుకోవడం వల్ల బీమా పథకాల లాభాలు కొనసాగుతాయని సూచించారు. ఎఫ్ఎల్సీ కౌన్సిలర్ అశోక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద సంవత్సరానికి రూ.436 ప్రీమియంతో రూ.2 లక్షల జీవిత బీమా లభిస్తుందని, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద సంవత్సరానికి రూ.20 చెల్లిస్తే రూ.2 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందని తెలిపారు. తక్కువ వ్యయంతో కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించవచ్చని పేర్కొన్నారు. సైబర్ మోసాలపై అవగాహన కల్పిస్తూ, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని, ఓటీపీలు మరియు వ్యక్తిగత బ్యాంకు వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. బ్యాంకు అధికారులు ఎప్పుడూ ఫోన్ ద్వారా ఓటీపీలు అడగరని స్పష్టం చేశారు. ఆన్లైన్ మోసాలకు గురైతే వెంటనే 1903 హెల్ప్లైన్ నంబర్కు సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామీణ ప్రజలు పొదుపు అలవాటు పెంపొందించుకుని, మద్యపానం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో పవార్ మున్నా, పవార్ చరణ్ సింగ్, చవాన్ పండిత్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ద్వాక్రా సంఘాల మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై సందేహాలు నివృత్తి చేసుకున్నారు.

# అదిలాబాదులో మరోసారి విక సించిన కమలం

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 13, (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ లో భారతీయ జ నతా పార్టీ మరోసారి తమ స త్తా చాటుకుంది. అదిలాబాద్ లో మరోసారి కమలం వికసిం చింది గతంలో బీజేపీ ఎమ్మెల్యే స్థానంను కైవసం చేసుకున్న అ నంతరం ఎంపీ స్థానం ను కూ డా దక్కించుకుంది. అంతేకాదు మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఆ దిలాబాద్ లో తమ సత్తా ఏం టో నిరూపించుకుంది. అత్యధి క స్థానాలు కైవసం చేసుకుని ఆదిలాబాద్ బల్దియా పీఠంపై జెండా ఎగురవేసేందుకు సిద్ధ మైంది. కాంగ్రెస్ పార్టీ అంతర్గత కుమ్ములాటలు మరోసారి కొం పముంచాయి. ఆ పార్టీలో గ తంలో వర్గ విభేదాలతో సతమ తమవుతూ నాయకులు ఎవరి తోవన వారు తమ కార్యక లా పాలను నిర్వహించారు. గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో చేదు అనుభవాలను చూసిన ఆ పార్టీ పార్టీ నుంచి సస్పెండ్ అయిన సీనియర్లందరినీ మ ళ్ళీ అక్కున చేర్చుకొని గత పం చాయతీ ఎన్నికల్లో ను మళ్లీ ఈ మున్సిపల్ ఎన్నికల్లోను రం గంలోకి దిగారు. ఎంతో ఉత్సాహంతో ఏకతాటిపై ఉన్నట్లు నటించిన సీనియర్ నాయకులు మళ్లీ ఈ బల్లి ఎన్నికల్లోను తమ అసంతృప్తిని మరోసారి బహిర్గతం చేశారు. సీ ఎన్నడూ లేని విధంగా ఈ బల్ది ఆ ఎన్నికల తలపడేందుకు కాంగ్రెస్ పార్టీ నుంచి అనేకమంది టిక్కెట్లు ఆశించి తమ నామినేషన్లను దాఖలు చేశారు. అయితే అనేకమంది ఆశించి టికెట్ లభించగా భంగపడ్డారు అయితే కొందరు గెలిచే సత్తా ఉన్నప్పటికీ వారికి టికెట్టు దక్కినట్టే దక్కి చివరి క్షణంలో రద్దు కావడంతో వారు స్వతంత్ర అభ్యర్థులుగా రెబల్గా రంగంలోకి దిగి తమ సత్తా ఏమిటో చూపించారు. స్వతంత్ర అభ్యర్థుల్లో దాదాపు నలుగురు కూడా కాంగ్రెస్ రెబల్స్ గానే పోటీ చేసినట్లు తెలుస్తోంది. గత అసెంబ్లీ, పార్ల మెంట్ ఎన్నికల్లో తోకముడి చి న పంచాయతీ ఎన్నికల్లో కొద్దిగా పుంజుకుందని భావించిన తరుణంలోనే బంద్ ఆ ఎన్నికల్లో రావడంతో ఆ పా ర్టీ మరోసారి ఘోర పరాజయా న్ని చవిచూసింది. గతంలో జిల్లా అధ్యక్షుడు లేకపోవడం వల్ల పార్టీ అంతగా పుంజుకోలేదని భావించారు బీసీసీ నియామకం తర్వాత జరిగిన ఈ రెండో ఎన్నికల్లో కూడా ఆ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ బల్దియా ఎన్నికల్లో నాయకుల మధ్య సఖ్యత సమన్వయం లేకపోవడం వల్లనే ఘోర పరాజయం చెవి చూసినట్లు అంతర్గతంగా ఆ పార్టీ నేతలు సమావేశంలో జరుపుతున్నట్టు తెలుస్తోంది. ఈ కుమ్ములు ఆటలే పార్టీ కొంపముంచాయని భావిస్తున్నారు. అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంటా మని గంటా పతంగా చెప్పిన కాంగ్రెస్ పార్టీ నేతలు కనీసం మ్యాజిక్ ఫిగర్ కు కూడా చేరు కోలేకపోయారు. అదిలాబాద్ బల్దియా పై జెండా ఎగరవేసేం దుకు ఆహర్నిశలు శ్రమపడింది అన్ని వర్గాలు ఏకమై దండయా త్ర చేసినట్లుగా అభ్యర్థుల గెలుపుకు చెమటోడిచ్చిన ఆ పార్టీ నాయకులు చివరికి బల్ది ఆపై పెత్తనం చెలాయించ లేక పోయారు. కేవలం 10 వార్డు ల్లో గెలిచి తన పరువును కాపా డుకుంది. అంతే కాకుండా గ తంలో భారత రాష్ట్ర సమితి ఆధీనంలో ఉన్న ఆదిలాబాద్ బల్దియా ను ఈసారి బిజెపికి అప్పగించినట్లు అయింది. బి ఆర్ ఎస్ ఆధీనంలో ఉన్న ఆది లాబాద్ బల్దియా పై ఒక్క సా రిగా పూర్తిగా పట్టు కోల్పోయిం ది. గత ఎంపి, ఎమ్మెల్యే ఎన్ని కల్లో సైతం పరాభవం చెవి చూ సినా పార్టీ మునిసిపల్ ఎన్నిక ల్లోను ఓటమి చవిచూసింది. అయినప్పటికీ ఆరు వార్డుల్లో తన అభ్యర్థులను గెలిపించు కొని పార్టీ పరువు కాపాడు కుం ది ఈసారి కూడా ఆదిలాబాద్ బంద్ ఆపై గులాబీ జెండా ఎగు రవేస్తామని ఆ పార్టీ నాయకు లు ఘంటా పతంగా చెప్పారు. అయినప్పటికీ ఆ పార్టీని అం తగా ప్రజలు ఆదరించలేకపో యారు. చివరికి ఆ పార్టీ నుం చి చైర్మన్ గా వ్యవహరించిన మాజీ మంత్రి కుమారుడు జోగు ప్రేమేందర్ తన వార్డులో ఘోరంగా పరాజయం పాల య్యారు. అక్కడ ఎంఐఎం అ భ్యర్థి విజయం సాధించారు. ఈసారి అనుకున్నట్లుగానే స్వ తంత్రులు తమ సత్తా చాటి చూపించారు.



# బాసర ఆలయ హుండీల లెక్కింపు

**51 రోజుల హుండీ ఆదాయం 68 లక్షల 35 వేల ఎనిమిది వందల ఎనభై రూపాయలు**

**బాసర, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ హుండీలను శుక్రవారం ఆలయ ఈవో అంజనదేవి ఆధ్వర్యంలో 150 రూపాయల అక్షరాభ్యాస మండపంలో నిర్వహించారు ఈ హుండీ లెక్కింపు ద్వారా ఆలయానికి 68 లక్షల 35వేల 880 రూపాయలు మరియు 71 గ్రాముల మిశ్రమా బంగారం ఒక కేజీ 500 గ్రాముల మిశ్రమా వెండి 30విదేశీ కరెన్సీల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో అంజనాదేవి తెలిపారు ఈ మొత్తం ఆదాయం 51 రోజులలో సమకూరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అంజనాదేవి ఏఈఓ గంగ శ్రీనివాస్ దేవస్థాన పర్యవేక్షకులు శివరాజ్ ఆలయ సిబ్బంది టీజీబి బ్యాంక్ సిబ్బంది వాగ్దేవి లేబర్ సొసైటీ సభ్యులు పోలీసులు హోంగార్డ్ సిబంది మరియు లలితా సేవా ట్రస్టు కోరుట్ల తదితరులు పాల్గొన్నారుద

# పీహెచ్సీలో ఎన్సీడీ సమీక్షా సమావేశం

**నేరడిగొండ ఫిబ్రవరి 13( ప్రజాజ్యోతి):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం అసంక్రమిత వ్యాధులు (ఎన్సీడీ) నియంత్రణ, అమలు తీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్న బీపీ, షుగర్ కేసుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సమావేశానికి వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూహెచ్ఓ) కన్సల్టెంట్ డాక్టర్ వంశీ, జిల్లా ఎన్సీడీ అధికారి డాక్టర్ శ్రీధర్ హాజరయ్యారు. సకాలంలో పరీక్షలు నిర్వహించి వ్యాధిని తొందరగా గుర్తిస్తే ప్రాణాపాయం తగ్గించవచ్చని డాక్టర్ వంశీ తెలిపారు. ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పని చేసి బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని జిల్లా ఎన్సీడీ అధికారి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్సీడీ కోఆర్డినేటర్ డాక్టర్ సద్దాం, అజయ్, రమణ, హెచ్ఈఓ పవార్, హెల్త్ సూపర్వైజర్లు రవీందర్, సంతోష్, స్వర్ణలతతో పాటు పీహెచ్సీ పరిధిలోని ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



# డ్రైనేజ్ సమస్యలపై అధికారుల సమగ్ర పరిశీలన

**మురుగు కాలువలు - తాగునీటి పై దృష్టి - సర్పంచ్ వినేష్**



**నేరడిగొండ ఫిబ్రవరి 13( ప్రజాజ్యోతి):** మండలం బొరిగాం గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ్య, తాగునీటి సమస్యలను అధికారులు గురువారం సమగ్రంగా పరిశీలించారు. ఎంపీఓ సంసుందర్ రెడ్డి, ఏఈఆర్‌డబ్ల్యూఎస్ సతీష్ గ్రామంలో పర్యటించి డ్రైనేజ్ వ్యవస్థ, మురుగు కాలువల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామంలోని పలు వీధుల్లో మురుగు కాలువల్లో సంవత్సరాలుగా చెత్త పేరుకుపోవడం, మురుగునీరు నిల్వ ఉండటం వల్ల దుర్వాసన వ్యాపిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ పరిస్థితి ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందని పేర్కొంటూ తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కాలువలను పూర్తిగా శుభ్రపరచి, మురుగునీటి పారుదల సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే మిషన్ భగీరథ ద్వారా అందుతున్న తాగునీటి సరఫరా స్థితిగతులను సమీక్షించారు. నీటి పంపిణీలో అంతరాయాలు లేకుండా నిరంతర సరఫరా జరిగేలా పర్యవేక్షణ పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాథోడ్ వినేష్ గ్రామంలోని వివిధ సమస్యలను అధికారులకు వివరించి, పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, యువ నాయకులు చవన్ పండిత్ తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇచ్చారు.

# 44 వ వార్డులో విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన వారిపై కే సు

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 13, (ప్రజా జ్యోతి):** మున్సిపాలిటీ పరిధిలో విజ యోత్సవ ర్యాలీలు నిర్వహించ రాదని, సంబంధిత అధికారుల అనుమతి తీసుకున్న తర్వాత నిర్దేశించిన రోజు మాత్రమే గె లుపొందిన వార్డు సభ్యులు వి జయోత్సవ ర్యాలీలు నిర్వహిం చాలని, నిబంధనలకు విరు ద్ధంగా ఆదిలాబాద్ పట్టణం లో ని బుక్తాపూర్ లో 44 వ వార్డు లో కౌన్సిలర్ గా గెలుపొందిన అభ్యర్థికి అనుకూలంగా డీజే ఏర్పాటు చేసిన ఆటో డ్రైవర్ షేక్ షోహేబ్, షేక్ ఇమ్రాన్, గెలిచిన అభ్యర్థి మహమ్మద్ రోహిత్ లపై కేసు నమోదు చే యడం జరిగిందని, నిబంధనల కు విరుద్ధంగా అనుమతులు లేకుండా విజయోత్సవ ర్యాలీ నిర్వహించినందుకు గాను ము గ్గురితోపాటు పాల్గొన్న వారిపై రోడ్డును అడ్డగించి నందుకు గా ను సౌండ్ పొల్యూషన్ తో పా టు ఎన్నికల నియమ నిబంధ నలు ఉల్లంఘించిన కేసులు నమోదు చేసినట్లు టూ టౌన్ సీఐ కే నాగరాజు తెలిపారు.



**కేసు నమోదు చేయబడిన వారి వివరాలు.**

1) మహమ్మద్ రోహిత్ o/శీ మహమ్మద్ మసూద్ (వార్డు కౌన్సిలర్ గా గెలిచిన అభ్యర్థి)

2) షేక్ షోహెబ్ o/శీ షేక్ రహీం

3) షేక్ ఇమ్రాన్ తీ/శీ డాల్డా కంపెనీ.

గెలుపొందిన కౌన్సిలర్లు కు సంబంధించి టపాకాయలు పేల్చడం ర్యాలీలు నిర్వహించ డం డీజేలో ఏర్పాటు చేయడం ఇలాంటివి నిషేధమని తెలిపి నప్పటికీ తెలియజేసినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవ ర్తించిన వారిపై కేసుల తప్పవ ని హెచ్చరించారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచు కొని ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు.

# ఆరో వార్డు లో కాంగ్రెస్ విజయం కౌన్సిలర్ భూర్ల శంకరయ్యను సన్మానించిన కాలనీవాసులు

**అదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 13 ( ప్రజా జ్యోతి ) :** అదిలాబాద్ మున్సిపాలిటీ ఆరవ వార్డు( హ్యాండీక్యాప్ కాలనీ ఇందిరమ్మ నగర్ ) ఫలితాల్లో కాంగ్రెస్ అభ్యర్థి భూర్ల శంకరయ్య–నర్మద తన సమీప బీజేపీ ప్రత్యర్థి పై 69 ఓట్లతో గెలుపొందారు. గత ఎన్నికలలో కూడా భూర్ల శంకరయ్య ఇండిపెండెంట్ గా నిల్చుని స్వల్ప ఓట్లతో ఓడిపోయారు. గత ఐదు సంవత్సరాలలో కాలనీవాసులతో మమేకమై , పేద ప్రజలకు అండగా నిలిచారు. తనకు తోచినంత సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



శంకరయ్య మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేశారు. అధికార పార్టీ అండతో కంది శ్రీనివాస్రెడ్డి గారి సహకారంతో ఆరో వార్డును అభివృద్ధి చేస్తానన్నారు.



# మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిని ని శ్రీహరి రావును సన్మానించిన మండల నాయకులు

**లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** నిర్మల్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఘనవిజయం సాధించిన మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి అప్పాల కావ్య గణేష్ ను నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావును మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం రోజున శ్రీహరి రావు నివాసంలో వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీహరి రావు నాయకత్వంలో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సాధించినందుకు శ్రీహరి రావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ ఏఎంసి వైస్ చైర్మన్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొండ్ర నరేష్ రెడ్డి,ఆత్మ కమిటీ డైరెక్టర్ కిరణ్ ఠాకూర్, నాయకులు లింగారెడ్డి, మండల నాయకులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



**బోథ్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని కరత్వాడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు లడేవార్ గంగాధర్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం భోజన ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు అందించడం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటి మరెన్నో కార్యక్రమాలతో ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సబ్బని కిషోర్ కుమార్, నందిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మూడో వార్డులో బిజెపి ఘన విజయం



**అదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 13 ( ప్రజా జ్యోతి ) :** అదిలాబాద్ మున్సిపాలిటీ మూడో వార్డ్ ఫలితాల్లో నిషిధ –ఆదిత్య కండెస్కర్ తన సమీప ప్రత్యర్థి బి.ఆర్.ఎస్ అభ్యర్థి పై 482 బారి ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఆదిత్య కండెస్కర్ ఆదిలాబాద్ లో సుపరిచితుడు . తన ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటున్నారు. ఆదిత్య కండెస్కర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో తనకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కౌన్సిలర్ గా గెలవడంతో నా యొక్క బాధ్యత ఇంకా పెరిగిందని స్థానిక ఎమ్మెల్యే పాయల్ సహకారంతో కాలనీ అభివృద్ధి పథంలో నడిపిస్తానని, కాలనీవాసులకు అండగా ఉంటానని తెలిపారు.

# 18న ఆదిలాబాద్‌లో సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 13, (ప్రజా జ్యోతి):** బంజారాల ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, ఈ నెల 18 వ తేదీన ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రాంలీలా మైదానం లో భారీ ఎత్తున వేడుకలు ని ర్వహిస్తున్నట్లు ఆదిలాబాద్ జిల్లా డిసిసి ప్రెసిడెంట్ డా. నరే ష్ జాదవ్ తెలిపారు. ఉత్సవ సమితి సభ్యులతో కలిసి ఆ యన జయంతి వేడుకల పోస్ట ర్లను విడుదల చేశారు. ఈ సం దర్భంగా డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ జిల్లాలోని బం జారా సోదర, సోదరీమణులు, ఉద్యోగులు, కార్మికులు, ప్రజా ప్రతినిధులు అందరూ ఉత్సా హంగా పాల్గొని ఈ ఉత్సవాల ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ



అధ్యక్షులు డా. జాదవ్ కృష్ణ నాయక్, ప్రధాన కార్యదర్శి చ వాన్ వినాయక్ రావ్, జాదవ్ హీరాలాల్ నాయక్, జాదవ్ బలిరాం, జాదవ్ సుభాష్, డా. క్రాంతి కుమార్, ఆడే సతీష్, సంతోష్ మరియు ఇతర స భ్యులు పాల్గొన్నారు.

## ఘణంగా ఆంగ్ల భాషా దినోత్స వ వేడుకలు

### ఉపాధ్యాయునికి సన్మానం

**ఆదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 13, (ప్రజా జ్యోతి):** అది లాబాద్‌లోని యు ఆర్ ఎ స్ ఆదిలాబాద్ పాఠశాలలో ఆంగ్ల భాషా దినోత్సవాన్ని ఘ నంగా నిర్వహించారు. ఈ కా ర్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అజయ్ (ఏఎంం, ఎస్ ఎస్. ఎ ఆదిలాబాద్) పాల్గొని ఉపాధ్యాయులు వి ద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆంగ్ల బోధన లో విశేష కృషి చేస్తున్న మార రవికాంత్ రెడ్డి అంగ్ల ఉపాధ్యా యునికి సహచర ఉపాధ్యా యులు కలిసి సన్మానం నిర్వ హించారు. సన్మానాన్ని స్వీకరిం చిన ఉపాధ్యాయుడు మాట్లా డుతూ, “నన్ను ఆంగ్ల భాషా ది నోత్సవం సందర్భంగా సన్మా నించిన నా సహచర ఉపాధ్యా యులకు అజయ్ కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపా రు. మీ ప్రోత్సాహం, మద్దతు నాకు ఎంతో ప్రేరణనిస్తుంది” అని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ప్రసంగాలు, పదజాల ఆటలు, క్విజ్ పోటీలు, పాట లు తదితర సాం స్కృతిక కా ర్యక్రమాలు నిర్వహించ బడ గా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలో పా ఠశాల ఉపాధ్యా యులు గణే ష్, రాజన్న,హరిక బోధనేతర సిబ్బంది దత్తు, రుతిక, స్వప్న, వీణ, రజిత తదితరులు పాల్గొ న్నారు.

## అదిలాబాద్ లో బిజెపి పార్టీ హవా .

**అదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి ):** అదిలాబాద్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో 49 వార్డులకు బీజేపీ 21 , కాంగ్రెస్ 11, బిఆర్ఎస్ 6, ఎంఐఎం 6, ఇండిపెండెంట్ 6 కైవసం చేసుకున్నాయి. దాదాపు మున్సిపల్ చైర్మన్ పదవి బిజెపికి దక్కనుంది. అదిలాబాదులో మున్సిపల్ చైర్మన్ జనరల్ మహిళా కావడంతో వారిలో ఎవరు మున్సిపల్ చైర్మన్ అవుతారని ఉత్కంఠంగా ఉంది. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ బిజెపి కావడంతో రాష్ట్రంలో అధికార పార్టీ కాంగ్రెస్ ఉన్న మున్సిపల్ ఎన్నికల్లో అదిలాబాద్ ప్రజలు బిజెపికి పట్టం కట్టారు . స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్ వెల్లడిస్తూ మాది వెనుకబడ్డ జిల్లా అయిన మా అదిలాబాద్ ప్రజలు చాలా తెలివైన వారని , ఎవరి వల్ల అభివృద్ధి జరుగుతుందో తెలుసుకొని ఓటు వేశారని , బిజెపి పార్టీ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి గారి నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందిందని , బిజెపి పార్టీ వల్లే ఢిల్లీలో అయినా, గల్లీలో అయినా అభివృద్ధి జరుగుతుందని గ్రహించి , అదిలాబాద్ పట్టణంలో బిజెపికి ఓటు వేశారని అన్నారు. బీజేపీ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసారు. అదిలాబాదులో పాయల శంకర్ ఎమ్మెల్యేగా వరుసగా మూడుసార్లు ఓడిన నిరాశ పడకుండా నాలుగవసారి 2019 లో బిఆర్ఎస్ తాజా మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న పై విజయం సాధించారు. అదిలాబాదులో బీజేపీ కాషాయం జెండాను ఎగరవేశారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మొదటిసారిగా అసెంబ్లీకి వెళ్ళిన తన ప్రస్తావంతో పలు సమస్యలను అసెంబ్లీలో చెప్పి తన మాట చతుర్యంతో అందరినీ ఆశ్చర్యపరిచారు. అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో తనకు పాత సన్నిహిత బంధం ఉంది.

# సర్వీస్ నిబంధనలు కచ్చితం గా పాటించాలి

### జిసిసి ఉట్నూర్ డివిజనల్ మే నేజర్ గుడిమల్ల సందీప్

**ఉట్నూర్, ఫిబ్రవరి 13, (ప్రజా జ్యోతి):** ఉట్నూర్ డివిజన్ లోని గిరిజన సహకార సంస్థ (జీసీసీ) పరిధి లోని ఉద్యోగులు అందరూ ప్ర భుత్వ సర్వీస్ రూల్స్ పాటిం చాలని జీసీసీ డివిజనల్ మే నేజర్ గుడి మల్ల సందీప్ కు మార్ స్పష్టం చేశారు. శుక్రవా రం నాడు ఉట్నూర్ లోని పి ఎం ఆర్సీ సమావేశ మందిరం లో జీసీసీ ఉద్యోగులకు ఏర్పా టు చేసిన రెండు రోజుల శిక్షణ, సమీక్ష సమావేశం రెండవ రో జున పాల్గొని మాట్లాడారు. రెం డో రోజు ఉద్యోగ నియమావళి, సర్వీస్ రూల్స్, సీసీఏ రూల్స్, ప్రాథమిక నియామాలు, బాధ్య తలు, లీవ్ రూ ల్స్, క్రమశిక్షణా చర్యలు వంటి వాటిపై పూర్తి స్థా యిలో అవగాహన కల్పిం చారు. రిసోర్స్ పర్సన్స్ రవికు మార్, వేణు తదితరులు పా ల్గొని ఉద్యోగులు అంకిత భా వం కలిగి ఉండాలని, గిరిజను లకోసం ఏర్పాటు చేసిన ఈ జీసీసీ ని బలోపేతం చేస్తూ, సంస్థ అభివృద్ధి కోసం పాటు ప డాలని సూచించారు.



ఎవరైనా ఉద్యోగి సర్వీస్ నిబంధనలకు విరుద్ధం గా ప్రవర్తిస్తే కఠిన చ ర్యలు తీసుకుంటాం అని డివి జనల్ మేనేజర్ సందీప్ కుమా ర్ హెచ్చరించారు. తర్వాత రిసోర్స్ పర్సన్స్ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో రిసోర్స్ పర్సన్ ఎల్విఎస్ రవి కుమార్, వేణు, సీనియర్ మేనేజర్లు సంతోష్ కుమార్, తార చంద్, సూపరింటెండెంట్ గులాబ్ సింగ్, మేనేజర్లు శ్రీనివాస్, ఇస్తారి, లక్ష్మణ్, మనోహర్ అకౌంటెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, డివిజనల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# గంజాయి తరలిస్తున్న ముగ్గురు అరెస్ట్

**ఉట్నూర్, ఫిబ్రవరి 13,( ప్రజా జ్యోతి):** గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద ఉన్న నాలుగు కిలోల గంజాయి మీ స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలిం చినట్లు ఉట్నూర్ సిఐ ఎం ప్ర సాద్ తెలిపారు. ఇంద్రవెల్లి పో లీస్ స్టేషన్ లో ఉట్నూరు సిఐ ఎం ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం తనిఖీలు ని ర్వహిస్తున్న సమయంలో విశ్వ సనీయ సమాచారం మేరకు మార్కగూడ గ్రామ పంచాయ తీ,నవ గూడకు చెందిన కొడప రమేష్ అలియాస్ కొడప గం గు, కుంరగంగారం, మార్కాపూ ర్, కొలాంగూడకు చెందిన కు మ్ర కృష్ణ ముగ్గురు కలిసి న వగూడ నుండి ఒక మోటార్ సైకిల్ పై గంజాయి తరలిస్తు న్నట్లు సమాచారం అందింది. ఈ మేరకు సిఐ ఎం ప్రసాద్, ఇంద్రవెల్లి ఎస్ఐ ఈ సాయన్న, పోలీసులు ఇంద్రవెల్లి స్మశాన వాటిక వద్ద వారి కోసం వేచి ఉండగా మధ్యాహ్నం సుమా రు ఒంటిగంట ప్రాంతంలో వా రు అక్కడికి చేరుకున్నారు. వా రిని ఆపి తనిఖీ చేయగా వారి వద్ద నుండి దాదాపు నాలుగు కిలోల గంజాయి, ఒక మోటార్ సైకిల్ మరియు రెండు సెల్ ఫో న్లు స్వాధీనం చేసుకొని సీజ్ చే యడం జరిగిందని పేర్కొన్నా రు. అనంతరం నిందితులను, స్వాధీనం చేసిన ప్రాపర్టీని పోలీ స్ స్టేషన్‌కు తరలించి, వారి పై కేసు నమోదు చేసి ఉట్నూర్ కోర్టుకు రిమాండ్ నిమిత్తం తర లించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఈ సాయన్న పాల్గొన్నా రు.

## ఘణంగా ఆంగ్ల భాషా దినోత్సవ వేడుకలు

### ఉపాధ్యాయునికి సన్మానం

**ఆదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 13, (ప్రజా జ్యోతి):** అదిలాబాద్‌లోని ఖ=ూ ఆదిలాబాద్ పాఠశాలలో ఆంగ్ల భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ూతీఱ ౕాయిఖఎ గారు (ూవీూ, ూూూ ఆదిలాబాద్) పాల్గొని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆంగ్ల బోధనలో విశేష కృషి చేస్తున్న మార రవికాంత్ రెడ్డి అంగ్ల ఉపాధ్యాయునికి సహచర ఉపాధ్యాయులు కలిసి సన్మానం నిర్వహించారు. సన్మానాన్ని స్వీకరించిన ఉపాధ్యాయుడు మాట్లాడుతూ, “నన్ను ఆంగ్ల భాషా దినోత్సవం సందర్భంగా సన్మానించిన నా సహచర ఉపాధ్యాయులకు మరియు శ్రీ అజయ్ సార్ కి హృదయ పూ ర్వక కృతజ్ఞతలు తెలిపారు.మీ ప్రోత్సాహం, మద్దతు నాకు ఎం తో ప్రేరణ నిస్తుంది” అని తెలి పారు. ఈ కార్యక్రమంలో ప్రసం గాలు, పదజాల ఆటలు, క్విజ్ పోటీలు, పాటలు తదితర సాం స్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలో పాఠశాల ఉపాధ్యా యులు గణేష్, రాజన్న, హరిక మరియు బోధనేతర సిబ్బంది దత్తు,రుతిక,స్వప్న వీణ,రజిత తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డులో బిజెపి విజయం

**అదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 13 ( ప్రజా జ్యోతి ) :**



మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో 15వ వార్డు సుందరయ్య నగర్ లో ఎన్నిక ఫలితాలు ఉత్కంఠంగా సాగాయి. బీజేపీ, కాంగ్రెస్, ఎమ్ఐఎం మూడు త్రిముఖ పార్టీలు గట్టి పోటీని ఇచ్చాయి. చివరకు బిజెపి అభ్యర్థి అశ్విని -గోరఖ్ నాథ్ ములే 27 స్వల్ప ఓట్లతో తన ప్రత్యర్థి ఎంఐఎం పై గెలుపొందారు. గోరఖ్ నాథ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్ సహకారంతో కాలనీని అభివృద్ధి చేస్తానని అన్నారు. గోరఖ్ నాథ్ ఇదివరకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.